


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 12-12-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 81 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## శాసన సభలో
# 'మాధ్యమ' దుమారం

- సభలో మర్యాదగా ఉండాలి.. చంద్రబాబు
- బాబు వ్యాఖ్యలపై భగ్గుమన్న ప్రతిపక్షం
- ఇంత సీనియారిటీ ఉండి ఏం లాభం.. స్పీకర్ తమ్మినేని
- స్పీకర్ వర్సెస్ చంద్రబాబు అగ్రహజ్వాలలు



అమరావతి: మూడో రోజు అసెంబ్లీ సమావేశాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. సభలో స్పీకర్ వర్సెస్ టీడీపీ అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. తెలుగు మీడియం స్కూళ్లపై చర్చ సందర్భంగా తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలంటూ టీడీపీ నేతలు పట్టుబట్టారు. ఈ సందర్భంగా స్పందించిన స్పీకర్.. ఇదేమన్నా ఖవాలి డ్యాన్సా? ఒకరి తర్వాత మరొకరికి అవకాశం ఇవ్వడానికి అంటూ వ్యాఖ్యానించారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ప్రతిపక్ష నేత చంద్రబాబు.. చైర్‌లో నుంచి లేచి మరీ స్పీకర్‌తో వాగ్వాదానికి దిగారు. మర్యాదగా ఉండాలంటూ స్పీకర్‌నుద్దేశించి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. బాబు వ్యాఖ్యలపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పట్ల అనుచితంగా మాట్లాడారంటూ ఫైర్ అయ్యారు. స్పీకర్ చైర్‌ను అవమానించారంటూ మండిపడ్డారు. మీ మీద నాకు గౌరవం ఉంది. కానీ ఇష్టానుసారం స్పీకర్‌పై ఆరోపణలు చేస్తే మంచిది కాదు అని చంద్రబాబును స్పీకర్ హెచ్చరించారు. స్పీకర్ చైర్‌ను చంద్రబాబు ఏమాత్రం గౌరవించడం లేదన్నారు. ఇంత సీనియారిటీ ఉండి ఏం లాభం అని ప్రశ్నించారు. తనపై చేసిన వ్యాఖ్యలను



చంద్రబాబు తక్షణమే వెనక్కి తీసుకోవాలని స్పీకర్ తమ్మినేని సీతారాం డిమాండ్ చేశారు. మరోవైపు చంద్రబాబు వ్యాఖ్యలపై అధికార పక్షం భగ్గుమంది. స్పీకర్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలను సభ్యులు తప్పుపట్టారు. చంద్రబాబును సభ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## విజయవంతంగా నింగిలోకి పీఎస్ఎల్వీ సీ-48..

- ప్రధాని మోదీ, సీఎం జగన్ అభినందనలు
- శాస్త్రవేత్తల సంబురాలు



వార్త 8వ పేజీలో..

## పౌరసత్వ బిల్లుపై ప్రజలను చైతన్యవంతులను చేయాలి

### రాజ్యసభలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: పౌరసత్వ సవరణ బిల్లుకు సమర్ధనగా ప్రధాని మోదీ బలమైన వాణిని వినిపించారు. విపక్షాల తీరును ఎండగట్టారు. దాయాది దేశమైన పాకిస్థాన్ ఎలా మాట్లాడుతుందో తు.చ. తప్పకుండా కొన్ని ప్రతిపక్షాలు అదే పరిభాషలో మాట్లాడుతున్నాయని అన్నారు. బుధవారం రాజ్యసభలో పౌరసత్వ సవరణ బిల్లు ప్రవేశపెట్టడానికి ముందు, సభలో అనుసరించాల్సిన వ్యూహంపై నిర్వహించిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ, ప్రతిపక్షాల తీరును ఎండగట్టాలని అధికార పార్టీ ఎంపీలకు పిలుపునిచ్చారు. పౌరసత్వ బిల్లుపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఎంపీలకు సూచించారు.

కాగా, పౌరసత్వ బిల్లు అనేది సువర్ణాక్షరాలతో లిఖించిన బిల్లు అవుతుందని ప్రధాని పేర్కొన్నట్టు సమావేశానంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియాకు తెలిపారు. సాధారణ మెజారిటీతో బిల్లు నెగ్గుతుందనే నమ్మకం తమకు ఉందని ఆయన చెప్పారు.

## అత్యాచారానికి మరణశిక్ష

- 7 రోజుల్లో దర్యాప్తు
- 14 రోజుల్లో కోర్టు వాదనలు
- వెరశి 21 రోజుల్లో తీర్పు
- కొత్త చట్టానికి గ్రీన్ సిగ్నల్, 'ఏపీ దిశ'గా నామకరణం



వార్త 8వ పేజీలో..

## 4 నెలల్లో లక్షల ఉద్యోగాలు

- దేశ చరిత్రలోనే ఓ రికార్డు
- వాలంటీర్లు, సచివాలయాల వ్యవస్థ విప్లవాత్మకమైన మార్పు
- సచివాలయాల ద్వారా 500 రకాలకుపైగా సేవలు
- సచివాలయాల్లో 82.5శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

అమరావతి: అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోపే అక్షరాల నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించడం అన్నది దేశ చరిత్రలోనే ఎక్కడా లేదని, అటువంటి మహత్తరమైన ఘట్టం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగాల ద్వారా అక్షరాల లక్షా 28వేల 858 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని, వాళ్లంతా గ్రామ సచివాలయాల్లో ఈ రోజు పనిచేస్తున్నారని, ఇది ఎంతో సంతోషం కలిగించే విషయమని ఆయన తెలిపారు. గ్రామ సచివాలయాల అంశంపై బుధవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడారు. వాలంటీర్లు, సచివాలయాల వ్యవస్థ లాంటి ఇంపార్టెంట్ సబ్జెక్ట్ మీద చర్చలో చంద్రబాబు



పాల్గొంటారని చాలా ఆశగా ఎదురుచూశానని, కాని తన ధోరణి మారదన్నట్టుగానే చంద్రబాబు రాలేదని సీఎం జగన్ పేర్కొన్నారు.

దాదాపు 11వేలకుపైగా గ్రామ సచివాలయాలు, మూడువేల వరకు వార్డు తరువాయి 2లో..

## అసెంబ్లీలో నీటి యుద్ధం..

అమరావతి: సాగునీటి జలాలపై ఏపీ అసెంబ్లీలో అధికార వైసీపీ, టీడీపీ మధ్య మాటల మంటలు రేగాయి. ప్రభుత్వ అవగాహనరాహిత్యంతో సాగునీటిని నిల్వ చేయలేకపోయారని, ఈ ఏడాది 798 టీఎంసీలు సముద్రంలో కలిశాయని టీడీఎల్పీ ఉపనేత రామానాయుడు తెలిపారు. తమ పాలనలో తరువాయి 2లో..

## రైతుకు సహాయంగా వైఎస్సార్ అగ్రిల్యాబ్స్

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ అగ్రిల్యాబ్స్ (వ్యవసాయ పరీక్షా కేంద్రాలు) ఏర్పాటుకు అనుమతినిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. భూసార పరీక్షలు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల్లోని నాణ్యతను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తోంది. అగ్రిల్యాబ్స్ ఏర్పాటుకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. జిల్లాస్థాయిలో 13 అగ్రిల్యాబ్స్‌తో పాటు విశాఖపట్నం, ఏలూరు, గుంటూరు, తిరుపతిలలో నాలుగు అగ్రిల్యాబ్ ప్రాంతీయ కోడింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వెల్లడించింది.

అగ్రిల్యాబ్స్‌లో పరీక్షించిన తరువాయి 2లో..




## పోలవరానికి సాయపడండి

### ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు వైఎస్సార్సీపీ ఎంపీల విజ్ఞప్తి

న్యూఢిల్లీ: పోలవరం ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చేసిన ఖర్చును వెంటనే తిరిగి చెల్లించాలని వైఎస్సార్సీపీ పార్లమెంట్ సభ్యులు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయసాయి రెడ్డి, లోక్ సభ పక్ష నేత మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీ ఎంపీలు బుధవారం పార్లమెంట్‌లోని ఆర్థిక మంత్రి కార్యాలయంలో మంత్రి నిర్మల సీతారామన్‌తో భేటీ అయ్యారు. కేంద్రం నుంచి అనేక పద్దుల రూపేణా రాష్ట్రానికి రావలసిన బకాయిలను తక్షణం విడుదల చేయాలని కోరుతూ ఎంపీలందరూ సంతకాలు చేసిన విజ్ఞాపన పత్రాన్ని మంత్రికి సమర్పించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 5,103 కోట్ల రూపాయల రుణం తీసుకుని ఖర్చు చేసింది. ఈ మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లించాలి. అలాగే 55,548 కోట్లతో పోలవరం ప్రాజెక్ట్ సవరించిన అంచనా వ్యయం ప్రతిపాదనలను వెంటనే ఆమోదించాలి. ప్రాజెక్ట్ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసే ఖర్చును 15 రోజుల గడువు తరువాయి 2లో..



# బాధిత మత్స్యకార కుటుంబాలకు విదేశాంగ మంత్రి పరామర్శ



మత్స్యకార బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న కేంద్ర విదేశాంగ మంత్రి సుబ్రమణ్యా జయశంకర్

న్యూఢిల్లీ : పాకిస్తాన్, బంగ్లాదేశ్ జైల్లో ఉన్న 30 మంది ఆంధ్రప్రదేశ్ కు చెందిన మత్స్యకారులు విడుదల చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమైక్య ఆధ్వర్యంలో మత్స్యకార బాధిత కుటుంబాలను ఢిల్లీ తీసుకుని వెళ్లగా, బుధవారం 30 మంది బాధిత కుటుంబాలను పార్లమెంట్ భవన్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి సారథ్యంలో , పార్లమెంట్ ప్యానల్ స్పీకర్ మిధున రెడ్డి విజయనగరం విశాఖ ఎంపీలు బెల్లాన చంద్రశేఖర్ ఎం వి వి సత్యనారాయణ ఎంపీల బృందం పాకిస్తాన్ బంగ్లాదేశ్ జైల్లో ఉన్న మత్స్యకారుల విడుదల చేయాలని కోరుతూ కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జయశంకర్‌ను కలవటం జరిగింది. మత్స్యకార కుటుంబ సభ్యులకు నాలుగు నెలలుగా పాకిస్థాన్ జైలు నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు లేకపోవటంతో విదేశాంగ శాఖ మంత్రి జయశంకంకు బాధిత కుటుంబాలు కన్నీటి పర్యంతం తమ గోడును వినిపించు కున్నారు.

బాధిత కుటుంబాలు బాధలను విన్న కేంద్ర విదేశాంగ మంత్రి వెంటనే వారి సమక్షంలోనే పాకిస్థాన్ రాయబార కార్యాలయానికి ఫోన్ చేసి పాకిస్తాన్ జైలులో ఉన్న మత్స్యకారులకు క్షేమ సమాచారములు వెంటనే భారతదేశానికి తెలుపవలసిందిగా పాకిస్తాన్ లో ఉన్న భారత అంబాసిడర్ కు ఆదేశాలు జారీ చేశారు.

కేంద్ర విదేశాంగ మంత్రి బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని చెబుతూ పాకిస్తాన్, భారత దేశముల మధ్య ప్రస్తుతం దౌత్యపరమైన సంబంధాలు దెబ్బతినడంతో మత్స్యకారుల విడుదలకు కొంత సమయం పడుతుందని, బాధిత కుటుంబాల అందరూ ధైర్యంగా ఉండాలని జైల్లో ఉన్న మత్స్యకారులు, వారి కుటుంబాలతో టెలిఫోన్లో మాట్లాడే ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తామని మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. బంగ్లాదేశ్ జైలులో ఉన్న ఎనిమిది మంది మత్స్యకారులు విడుదల కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని, వచ్చే శనివారం బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ మంత్రి, భారతదేశానికి వస్తున్నారని ఆ సమయంలో వారు విడుదల కోసం మాట్లాడి త్వరలోనే మత్స్యకారులు స్వదేశానికి రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, బాధిత కుటుంబాలు పోవద్దని వాళ్ళకి మనోధైర్యాన్ని చెపుతూ విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్, వైయస్సార్ సిపి ఎంపీలకు, బాధిత కుటుంబాలకు మత్స్యకార నాయకులకు భరోసా ఇచ్చారు.పాకిస్తాన్ బంగ్లాదేశ్ జైల్లో ఉన్న మత్స్యకారుల విడుదల కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న టువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి గారికి బాధిత కుటుంబాలు తరపున ప్రత్యేక ధన్యవాదాలు జానకిరామ్ తెలియజేశారు.

తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీలు బెల్లాన చంద్రశేఖర్,ఎంవివి సత్యనారాయణ , గోరంట్ల మాధవ్ , నందిగం సురేష్, బాధిత కుటుంబాలతో పాటు ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకార యువజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్, శ్రీకాకుళం జిల్లా మత్స్యకార సహకార సంఘం, అధ్యక్షుడు. కోనాడ నరసింగరావు, మత్స్యకార నాయకులు మూగి శ్రీ రాములు మూగి గురు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకోసం భవానీ దీక్షలు

### ఐదు వందల కిలోమీటర్లు మేర పాదయాత్ర



పెందుర్తి : తన కుటుంబం కోసం భుజాన ఎత్తుకున్న వారిని మనం చూశాం, చూస్తున్నాము. మన జీవితం అంతా స్వార్థంతో నిండిపోతున్న ఈ రోజుల్లో ఊరుకోసం, ఊళ్లో ఉన్న ప్రజల కోసం నిస్వార్థంగా ప్రార్థించే హృదయాలను మనం బహుశా చూసివుండకపోవచ్చు. కానీ తన ఊరి కోసం, ఊళ్ళో ఉన్న ప్రజల కోసం తపనతో అరాటపడుతున్న వారిని మనస్ఫూర్తిగా అభినందించాలని పెందుర్తి ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళ్తే..

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం పెందుర్తిలో మనిషి ఎప్పుడూ కూడా మనం, మన కుటుంబం బాగుండాలని నిత్యం స్వార్థంతో తపన పడడము మనం చూస్తుంటాం. దీనికి భిన్నంగా శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, రాయవలస గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన ఎనిమిది మంది యువకులు తమ గ్రామాల్లో ఉన్నపాడి పంటలు, పశు పాడి సంపద' గ్రామంలో ఉన్న ప్రజలందరూ' సుఖ సంతోషాలతో జీవించాలని' ఆకాంక్షిస్తూ 41 రోజుల పాటు దుర్గాదేవి మాల ధారణ దీక్ష తీసుకుని దుర్గా దేవి అమ్మవారి కి నిత్య పూజలు జరిపించారు. అనంతరం డిసెంబరు 18 తేదీన విజయవాడలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో నిర్వహించే చండీ హెూమానికి రాయవలస గ్రామం నుంచి విజయవాడ వరకు పాదయాత్ర చేయడానికి ఈ 8 మంది సంకల్పించారు. దీనిలో భాగంగా యువకులందరూ డిసెంబర్ 6న విజయవాడ పాదయాత్ర చేపట్టారు.వీరంతా డిసెంబర్ 18న చండీ హెూమం పాల్గొని తమ గ్రామం ప్రజలు బాగుండాలని పూజలు చేయనున్నారు. తమ గ్రామ అభివృద్ధి కోసం గత ఆరు సంవత్సరాలు గా దుర్గాదేవి దీక్ష చేపట్టి విజయవాడకు తమ గ్రామం నుంచే ప్రతి సంవత్సరం చండీ హెూమానికి పాదయాత్ర నిర్వహిస్తామని రాయ వలస గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన పసుపు రెడ్డి దిలీప్ ఎం సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ పాదయాత్ర విశాఖపట్నం జిల్లా పెందుర్తి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా వీరిద్దరూ మాట్లాడుతూ 6 సంవత్సరాల క్రితం మా గ్రామంలో నీరు లేక పంటలు పండేవి కాదన్నారు.

ఈ సమస్యను గుర్తించిన తమ గ్రామానికి వ్యవసాయ కుటుంబానికి చెందిన 8 యువకులను కలిసి దుర్గా దేవి అమ్మవారి దీక్షను చేపట్టి శ్రీకాకుళం జిల్లా, రాయవలస గ్రామం నుంచి విజయవాడకు సుమారు 500 కిలోమీటర్లు దూరం ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో పాదయాత్ర: చేస్తున్నామన్నారు. మా పాదయాత్రకు దుర్గా దేవి అమ్మవారు కరుణించి రాయవలస గ్రామానికి వ్యవసాయ పంటలు పండేలా చూడాలని ఆకాంక్షను వెళ్లబోసుకున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలను చేపడుతుంది

### జిల్లా కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం : ప్రభుత్వ రంగంలో వైద్య సేవలను మెరుగుపరచడానికి, రోగులకు మెరుగైన సేవలు అందించడానికి, స్వస్థత చేకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలను చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ఆసుపత్రుల అభివృద్ధి కమిటీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లు, ఆసుపత్రుల సూపరిం టెండెంట్లు ప్రభుత్వ ఉద్దేశాని కనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. అనకాపల్లి లోని జిల్లా ఆసుపత్రి కి కేంద్ర ప్రభుత్వం నుంచి కాయకల్ప అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే జిల్లా ఆసుపత్రులలో మొదటి స్థానంలో నిలిచినందుకు ఆయన డాక్టర్లను అభినందించారు. ఆసుపత్రులలో వైద్య పరిక రాల కొనుగోలు, వాటి మరమ్మతులకు ఆయన అనుమతించారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు, పురోగతిపై సమీక్షించారు. ఆస్పత్రులలో తీసుకుంటున్న రక్షణ పరమైన చర్యలు, భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. సీసీ కెమెరాల ఏర్పాటు, పని తీరుపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కింగ్ జార్జి ఆసుపత్రి, ఈ ఎన్ టి ఆసుపత్రి, రాణి చంద్రమతి దేవి ఆసుపత్రి, కంటి ఆసుపత్రి, చెస్ట్ హాస్పిటల్, విక్టోరియా జనరల్ ఆసుపత్రి, మెంటల్ కేర్ ఆసుపత్రి, అనకాపల్లిలోని జిల్లా ఆసుపత్రుల అభివృద్ధి కమిటీల సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ ఆసుపత్రుల సూపరింటెం డెంట్లు, వైద్య ఆరోగ్య శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అమ్మఒడి పథకం గడువు పెంచాలి

భీమునిపట్నం : రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అమ్మఒడి పథకం వెరిఫికషన్ గడువు బుదవారంతో అవడం వలన చాలామంది లబ్ధిదారుల నష్ట పోతున్నారని, ఇంకా చాలా మందికి ఈ సమాచారం అందలేదని అందులో కొన్ని మున్సిపాలిటివి పంచాయతీలకు పంచాయాతీలవి మునిసిపాలిటీలకి వెళ్ళిపోయి గందరగోళంగా వున్నాయని చిరునామాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, దీని వల్ల అమ్మఒడి గడువు తేదీని పొడిగించి అందరికి లబ్దిపొందే విదంగా న్యాయం చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి రవ్వ.నరసింగరావు,పార్టీ నాయుకులు ఎస్.అప్పలనాయుడు, కెవిపిఎస్ నాయుకురాలు బాగం లక్ష్మి తదితరులు డిమాండ్ చేశారు.

# అరకులోయ రైల్వేస్టేషన్లో ప్రమాదం

### క్రేన్‌తో లోడింగ్ చేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి కింద పడిన కార్మికులు



అరకులోయ : కోరాపుట్ జిల్లా కి చెందిన 23 మంది కాంక్రీట్ స్వీపర్ కార్మికులు గూడ్స్ బోగీల్లో సరుకు లోడ్ చేస్తుండగా విద్యుత్ ఘాతనికి గురై ఇద్దరు కార్మికులు కింద పడిపోయారు. కోరాపుట్ జిల్లా, రామగిరి గ్రామానికి చెందిన పాంగి భోయిదే (25) అక్కడి కక్కడే మృతి చెందాడు. భోయి పరిగుడ గ్రామానికి చెందన కిల్లో ఉద్యో పరిస్థితి విషమంగా ఉండటంతో అరకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి తరిలించి చికిత్స అందిస్తున్నారు. విద్యుత్ సరఫరా నిలుపుదల చేయకుండా పనులు చేయడంతో ప్రమాదం జరిగినట్టు కార్మికులు చెబుతున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం : ఈ 'నెల 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పక్కాగ ఉండాలని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు.

బుధవారం ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ ను ఆయన సందర్శించి పరిశీలించారు. కన్వెన్షన్ సెంటర్ లో సీటింగ్ ఏర్పాట్లు, వేదిక, వేదిక పై బ్యానర్, తదితర ఏర్పాట్లులో లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భనలో విశాఖపట్నం రెవెన్యూ డివిజల్ అధికారి పెంచల కిషోర్, ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పివిజిడి ప్రసాద రెడ్డి, యూనివర్శిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# నాలుగు నెలల్లో నాలుగు లక్షల ఉద్యోగాలు

సెక్రటేరియట్‌లు.. మొత్తం సుమారు 15వేల గ్రామ, వార్డు సెక్రటేరియట్లలో లక్షా 28వేల 858 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరారు. దాదాపుగా 20 లక్షలమంది ఎనిమిది రోజులపాటు గ్రామ సచివాలయ పరీక్షలకు హాజరయ్యారు. ఎంతో పారదర్శకంగా, అభ్యర్థులకు ఏమాత్రం అసౌకర్యం కలుగకుండా, ఎలాంటి అవాంతారాలు లేకుండా అధికారులు ఈ పరీక్షలను నిర్వహించారు. ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపే అవకాశం ఇవ్వకుండా అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించినందుకు అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిని అభినందిస్తున్నాను. సచివాలయ ఉద్యోగాలు పొందిన వారిలో 82.5శాతం మంది ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలు ఉన్నారు. ఇందులో ఒక్క బీసీలే 51.9శాతం మంది ఉన్నారు. మొత్తం 82.5శాతం ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాల వారికి ఉద్యోగాలు రావడం ఎంతో విప్లవాత్మక చర్య.

వీటికి అనుబంధంగా రెండు లక్షల 65వేలకు పైచిలుకు గ్రామవాలంటీర్లను నియమించాం. ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామవాలంటీర్ నియామకాన్ని చేపట్టాం. వారికి నెలనెలా రూ. 5వేల జీతం ఇస్తున్నాం. ఎక్కడైనా ఎవరైనా వివక్ష చూపినా, లంచాలు తీసుకున్నా, అవినీతికి పాల్పడినా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి కనెక్ట్ అయ్యేలా ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చాం. అవినీతికి సంబంధించి ఈ టోల్ ఫ్రీ నంబర్‌కి ఎవరైనా ఫోన్‌చేస్తే వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించేస్తాం.

ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామవాలంటీర్‌ను నియమించి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా డోర్ డెలివరీ చేసేవిధంగా ఈ వ్యవస్థను రూపొందించాం. ప్రతి రెండువేల జనాభాకు ఒక గ్రామ సెక్రటేరియట్ ఉంటుంది. గ్రామవాలంటీర్లు, గ్రామ సెక్రటేరియట్ రెండూ కలిపి ఆ రెండువేల జనాభాకు సంబంధించిన అన్ని అంశాలను చూడటమే కాకుండా.. ప్రతి ప్రభుత్వ సేవను డోర్ డెలివరీ చేయనున్నాయి. ఈ పథకంలో భాగంగా ప్రతి లబ్ధిదారుడికి మంచి జరిగేలా చూడటం. అర్హులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వ పథకం, ఆ పథకంలోని లబ్ధిదారుల వివరాలతో కూడిన జాబితాను గ్రామ సెక్రటేరియట్ బయట అతికించే విధానం తీసుకొస్తున్నాం. ఆ పథకానికి ఉన్న అర్హత ఏమిటి అన్నది కూడా జాబితానే పక్కనే అతికిస్తాం. ఎవరైనా అర్హులైన అబ్ధిదారులకు మిస్ అయితే.. వారు ఎలా నమోదుచేసుకోవాలో కూడా పక్కనే తెలియజేసేవిధంగా పోస్టర్లు అతికిస్తాం. దీనివల్ల అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుంది. అదేవిధంగా అనర్హులు ఎవరైనా లబ్ధిపొందినా తెలిసిపోతుంది. వారిని గ్రామసభలు, సోషల్ ఆడిట్ ద్వారా తొలగిస్తాం. ఈ రెండు చేసేందుకు పర్మినెంట్ సోషల్ ఆడిట్ మెకానిజాన్ని గ్రామ సెక్రటేరియట్లలో అంతర్భాగం చేస్తున్నాం.

దాదాపుగా 500 రకాల సేవలను గ్రామసెక్రటేరియట్లు అందించనున్నాయి. ఏయే సేవలు ఎన్నెన్ని రోజుల్లో అందజేస్తామనేది కూడా స్పష్టంగా తెలియజేసేవిధంగా డిస్‌ప్లే ఉంటుంది. వారానికి ఒక రోజు స్పందన కార్యక్రమం ద్వారా ప్రజలు సమస్యలు తెలుసుకునేందుకు అధికారులు అందుబాటులో ఉంటారు. సోమవారం స్పందనలో వచ్చిన సమస్యలు, వాటి పరిష్కారం అంశాన్ని మంగళవారం నేను నేరుగా సమీక్షిస్తున్నాను. గ్రామ సెక్రటేరియట్‌లో జరిగే స్పందన కార్యక్రమం ద్వారా పూర్తిగా అభివృద్ధితో కూడిన పరిపాలన ముఖచిత్రం మారిపోతోబోతుంది. ఇది విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుంది. ఈ చర్చలో చంద్రబాబునాయుడు కూడా పాల్గొని ఉంటే బాగుండేది. వాళ్లు ప్రవేశపెట్టిన జన్మభూమి కమిటీలు ఎలా ఫెయిలయ్యాయి.. గ్రామ సెక్రటేరియట్‌లు ఏవిధంగా సక్సెస్ అవుతున్నాయో సభలో చర్చ ఆయనకు తెలిసేలా ఉండేది అని సీఎం వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. సభకు రాలేకపోయినా తన ప్రసంగాన్ని చంద్రబాబు టీవీలో చూస్తూ నాలెడ్జ్ పెంచుకుంటారని ఆయన ఛలోక్తి విసిరారు. అనంతరం సభను గురువారం ఉదయం 9 గంటలకు స్పీకర్ తమ్మినేని సీతారాం వాయిదా వేశారు.

## పోలవరానికి సాయపడండి

లోగా కేంద్రం తిరిగి చెల్లింపులు జరిపేలా ఒక పటిష్టమైన యంత్రాంగాన్ని రూపొందించాలని ఆ విజ్ఞాపన పత్రంలో ఎంపీలు కోరారు. విజ్ఞాపన పత్రంలోని ఇతర ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి...

రెవెన్యూ లోటు గ్రాంట్‌ను సవరించాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో జరిపిన సమావేశంలో 2014-15 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు గ్రాంట్‌ను సవరించడానికి కేంద్ర ప్రభుత్వ అధికారులు అంగీకరించారు. ఈ అంశానికి త్వరిగతిన పరిష్కారం కనుగొని రెవెన్యూ లోటు గ్రాంట్ కింద రాష్ట్రానికి రావలసిన 18,969 కోట్లను సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలి. వెనుకబడిన ప్రాంతాల గ్రాంట్ కింద 1050 కోట్లు ఇవ్వండి రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని ఏడు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఆరేళ్ళపాటు ప్రత్యేక సహాయం అందిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ పద్దు కింద ఇప్పటి వరకు 1050 కోట్లు మాత్రమే విడుదల చేశారు. మిగిలిన 1050 కోట్లను కూడా విడుదల చేయాలి. యూపీ, మధ్యప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్, ఒడిషాలోని కలహండికి ఇలాంటి ప్రత్యేక ప్యాకేజీ అమలు చేశారు. ఆయా ప్రాంతాల్లోని తలసరి ఆదాయం ప్రాతిపదికన ప్యాకేజీ గ్రాంట్‌ను నిర్ణయించడం జరిగింది. బుందేల్‌ఖండ్, కలహండి ప్రాంతాల్లో తలసరి ఆదాయం 4 వేల రూపాయలుగా లెక్కగట్టి ప్యాకేజీ అందించారు. అదే ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతాలకు వచ్చే సరికి తలసరి ఆదాయాన్ని కేవలం 400 రూపాయలుగా లెక్కించడం జరిగింది. నిర్హేతుకమైన ఈ ప్రాతిపదికను సరిదిద్దాల్సిందిగా విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. జీఎస్టీ బకాయిల కింద 1605 కోట్లు వెంటనే విడుదల చేయాలి జీఎస్టీ నష్టపరిహారం చెల్లింపు బకాయిల కింద కేంద్రం రాష్ట్రానికి 1605 కోట్ల రూపాయలు ఇవ్వవలసి ఉంది. నెలల తరబడి ఈ మొత్తాన్ని పెండింగ్‌లో పెట్టడాన్ని ఎంపీలు ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఈ తరుణంలో జీఎస్టీ బకాయిల చెల్లింపుల్లో అసాధారణ జాప్యం నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సమస్యల్లో కూరుకుంటుందో వివరించాల్సిన అవసరం లేదు. ఈ నెల 18న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరుగుతున్నందున ఈ బకాయిలపై తక్షణమే చర్యలు తీసుకుని రాష్ట్రానికి రావలసిన 1605 కోట్ల రూపాయలను విడుదల చేయవలసిందిగా ఎంపీలు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## రైతుకు సహాయంగా వైఎస్సార్ అగ్రిల్యాబ్స్

తర్వాతే ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను రైతులకు విక్రయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉత్పత్తిదారులు, సరఫరాదారులు ప్రభుత్వ అగ్రిల్యాబ్స్ ద్వారా ఇచ్చే ధృవపత్రాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించింది. నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను అరికట్టడమే లక్ష్యంగా అగ్రిల్యాబ్‌లు పనిచేయనున్నాయి. నాబార్డు ఆర్థిక సాయంతో ఏర్పాటు కానున్న అగ్రిల్యాబ్‌లను మార్కెటింగ్, పోలీస్ హౌసింగ్ శాఖలు నిర్మిస్తాయి.

## అసెంబ్లీలో నీటి యుద్ధం..

కుప్పం కంటే ముందే పులివెందులకు నీళ్లు ఇచ్చామని ఆయన గుర్తుచేశారు.

రామానాయుడు వ్యాఖ్యలకు వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. శ్రీశైలం నుంచి కాల్వల సామర్థ్యం మేరకు నీటిని తీసుకున్నామని, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులన్నీ నింపామని ఆయన చెప్పారు. ఐదేళ్లలో ప్రాజెక్టుల పూర్తిపై చంద్రబాబు దృష్టి పెట్టలేదని శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. వైఎస్ చేపట్టిన ప్రాజెక్టులను ప్రారంభించి.. నీళ్లు ఇచ్చానని చంద్రబాబు చెప్పారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయంటే వైఎస్సే కారణమని శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు.

శ్రీకాంత్ రెడ్డి వ్యాఖ్యలపై టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు స్పందించారు. 6 నెలల్లో రాయలసీమ ప్రాజెక్టుల్లో తట్టెడు మట్టి తీశారా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. మిగులు జలాలు అవసరం లేదని ట్రిబ్యునల్‌కు నాడు వైఎస్ లేఖ ఇచ్చారని, అలాంటి వ్యక్తిని వాళ్లు పొగుడుతున్నారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. కృష్ణా వరదల సమయంలో సీఎం జగన్ విదేశాలకు వెళ్లారని ఆయన గుర్తుచేశారు. వరదలు వస్తే ప్రాజెక్టులు నింపడంపై దృష్టి పెట్టకుండా.. ప్రతిపక్ష నేత ఇల్లు ఎలా ముంచాలనే ఆలోచించారని అచ్చెన్నాయుడు విమర్శించారు.

# పెంచిన ఆర్టీసీ ఛార్జీలు తక్షణమే తగ్గించాలి




అచ్యుతాపురం : పెంచిన ఆర్టిసి చార్జీలు తక్షణమే తగ్గించాలని సిపిఎం నాయకులు కర్రి అప్పారావు డిమాండ్ చేశారు . బుధవారం మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన ఆర్టీసీ ఛార్జీలుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ నిరసనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉల్లి ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ,తక్షణమే ఉల్లి ధరలు తగ్గించి రేషన్ డిపోలు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కూండ్రపు సోమునాయుడు, టి రాములమ్మ, చేపల తాతయ్య, చొప్పా రమణ తదితరులు ఉన్నారు.

# కాలంతో పాటు బోధనా విధానాలలో మార్పు

## గీతం వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ




సాగర్‌నగర్ : పాఠ్య పుస్తకాలు, తరగతి గదులలో బోధన ద్వారా విషయ పరిజ్ఞానం నేర్చుకునే స్థితి నుంచి ల్యాప్‌టేప్‌లు, డిజిటల్ మాధ్యమాల యుగంలోకి మనం మారామని ఈ నేపద్యంలో అధ్యాపకుల బోధన విధానాలలో సహితం మార్పు రావాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ప్రభావ వంతమైన బోధన, పరిశోధన పద్దతులు " అనే రెండు రోజుల వర్క్‌షాప్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. విశ్వవిద్యాలయాలలో అధ్యాపకులకు బోధన, పరిశోధన, పరిపాలన, కన్సల్టెన్సీ అనేవి సమానంగా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు పరిశోధనా ఫలితాలను కేవలం పదోన్నతికోసం, జర్నల్స్‌లో ప్రచురణ కోసం పరిమితం చేయుకుండా వాణిజ్య ప్రయోజనం అందించే అధ్యాయనంగా పరిగణించాలని సూచించారు. విద్యార్థుల పరీక్షా ఫలితాలకు, అధ్యాపకుల ప్రతిభకు సరిపోల్చి లోపాలను సరిదిద్దే సరికొత్త మూల్యాంకన విధానాన్ని గీతంలో అమలు చేయనున్నామని ఆయన పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్‌గా హాజరయిన ఐఐటి మద్రాస్ భౌతిక శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులను సొంత బిడ్డలుగా భావించి వారికి కోర్సు అర్థం అయ్యే విధంగా బోధనా విధానాలను మార్చుకోవలసిన బాద్యత అధ్యాపకులపై ఉందన్నారు. విశ్వవిద్యాలయాలలో అధ్యాపకులు బోధన, పరిశోధనలను సమతుల్యంతో నిర్వహించాలన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ఎమ్.శరత్ చంద్రబాబు మాట్లాడుతూ అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలోనే విద్యార్థులకు, పరిశోధనలపై ఆసక్తి కలిగేలా చిన్న ప్రాజెక్టులను అప్పజెప్పాలని భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం సూచిస్తోందన్నారు.

కార్యక్రమంలో గీతం సెంటర్ ఫర్ టెర్నింగ్ అండ్ సస్టైనబిలిటి డైరక్టర్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.ప్రసాదరావు, భౌతిక శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.వి.రమేష్ తదితరలు పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



చోడవరంః మండలంలోని అంభేరుపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆలయంలో దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత భక్తి, శ్రద్దలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టమహోత్సవం సందర్భంగా హెూమాలు, విశేష పూజలు, స్థానిక భక్తి మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. తనకల కోటి దేముళ్ళు, తనకల జగన్, తాతం నాయుడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ కళశాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారి ఆలయం వద్ద సమర్పించారు. మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ వేగి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి నాగదుర్గ గోవింద, వేగి ముత్యాలనాయుడు, మాజీ ఉప సర్పంచ్ శరగడం ప్రసాద్, స్థానిక నాయకులు దాడి నాగేశ్వరరావు, దాడి ప్రసాద్, పెంటకోట కోటి ముత్యాలనాయుడు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోవాడలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

మండలంలోని గోవాడ గ్రామంలో నేతనంగా నిర్మాణం చేపట్టిన దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ ఏడువాక లక్ష్మణకుమార్ తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజల సహాయ సహకారాలతో జరిగే ఈ ఉత్సవంలో భాగంగా ఉదయం 9.42 నిమిషాలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, మధ్యాహ్నం భారీ అన్నదానం ఉంటాయన్నారు. అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ఎడ్లపరుగుపోటీలు ఉంటాయన్నారు. విజేతలకు వరుసగా 8వేలు, 6వేలు, 4వేలు, 3వేలు, 2వేలు 15 వందలు నగదు బహుమతులు ఉంటాయని, 100 రూపాయలు నామినేషన్ చెల్లించి పోటీలలో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు కమిటీ వారిని సంప్రదించాలన్నారు.



# నిత్యవసర వస్తులవుల ధరలు నియంత్రించాలి

## నిరసన తెలిపిన సిపిఐ నాయకులు



చోడవరంః పెరుగుతున్న నిత్యవసర ధరలు నియంత్రించేందుకు ప్రభుత్వం తక్షన చర్యలు చేపట్టాలంటూ సి.పి.ఐ పార్టీ నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్.టి.సి, కాంప్లెక్సు సమీపంలోని ప్రధాన రహదారిలో పార్టీ కార్యకర్తలతో కలిపి రాస్తారాకో నిర్వహించి నిత్యవసర వస్తువుల ధరలు అదుపుచేయాలని, ఉల్లిపాయల ధరలు సామాన్యుకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్కోని రానివ్వం

## స్టీల్ కార్మిక సంఘాల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు

విశాఖ సిటీః నగరంలోని పౌర గ్రంధాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల నుండి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.హెచ్.నర్సింగరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యన్నారయాణ, సిపిఐ(ఎంఎల్) ఎ అప్పరావు, ఎంసిపిఐ శంకరరావు, తెలుగుదేశం పార్టీ నుండి వి. రవికుమార్, జెనసేన సోమయ్య,లోక్‌సత్త మూర్తి, విసికె జార్జ్ బంగారి, ఆఫ్ పార్టీ బాస్కర్, బిఎస్‌పి దాలిరాజు,సిపిఎం నగరకార్యదర్శి బి గంగారావు, విఎస్ పద్మనభారాజు పాల్గొన్నారు

తెలుగు ప్రజల పోరాట ఫలం విశాఖ ఉక్కు రక్షణకోసం ఈ క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా అమోదించాయి దీని అమలుకు కృషి చెయ్యాలని నిర్ణయించాయి.

1966లో విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు పేరుతో ప్రజానీకం పోరాడి 32మంది ప్రజల ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపైన వుందని నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్లాంట్ నిర్మించి 30ఏళ్ళు గడిచిపోతున్నప్పటికి నిర్వాసితులకు పూర్తి న్యాయం జరగలేదు. వేలాది మంది అర్ కార్డుదారులు ఉద్యోగాలు



రాక తీవ్ర ఇబ్బందులు ఐడుతున్నారు. ఈ భూములను విదేశీ బహుళజాతి పరిశ్రమ పోస్కో స్టీల్‌కు కట్టబెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గం. దీన్ని అఖిల పక్ష రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. విశాఖ ఉక్కు భూములను పోస్కో స్టీల్‌కు కేటాయించరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి విశాఖ ఉక్కును ప్రయివేటుపరం చెయ్యవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తున్నాము.

అదేవిదంగా విశాఖ ఉక్కును ప్రోత్సహించేందుకు గాను అత్యంత నాణ్యత కలిగిన విశాఖ ఉక్కు ఉత్పత్తులను ప్రభుత్వం చేపట్టే నిర్మాణాలలో వినియోగించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామంటూ, ఈ నెల 13న అమరావతిలో విశాఖ స్టీల్ కార్మిక సంఘాలు తలపెట్టిన మహా నిరసన కార్యక్రమానికి అఖిలపక్ష రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయని నాయకులు తెలిపారు.

# హెల్మెట్ ధరించడంపై 'ఉషోదయ' వినూత్న ప్రచారం



చోడవరంః వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణాలు సాగించాలంటూ పట్టణంలోని స్థానిక ఉషోదయ విద్యాసంస్థ విద్యార్థులు వినూత్నంగా బుధవారం ప్రచారం చేపట్టారు. కళాశాల నుంచి భారీ ర్యాలీగా వచ్చి కొత్తూరు జంక్షన్‌లో విద్యార్థులంతా మానవహారంగా ఏర్పడి బిట్.2.కె. 19 ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలు ప్రదర్శించి అలరించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం మృత్యువాత పడుతున్నారని, వాహనదారులలో అవగాహన కల్పించేందుకు ఇలా వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఉషోదయ విద్యాసంస్థల ఛైర్మన్ జె.రమణాజీ తెలిపారు. కాగా విద్యార్థుల వినూత్న ప్రచారంను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. కళాశాలల అధ్యాపకులతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నియంతృత్వ ధోరణి విడనాడాలి

## - పెంచిన ఆర్టీసీ ఛార్జీలు వెంటనే తగ్గించాలి - 41వ వార్డు టీడీపీ యువనాయకుడు కార్తీక్ (కుట్టు)




కంచరపాలెం : పెంచిన ఆర్ టీసి చార్జిలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 36, 41 42, 43 వార్డుల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో స్థానిక ఓల్డ్ ఐటిఐ జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసనలో ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు టీడీపీ యువనాయకుడు కార్తీక్ (కుట్టు) మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, పాలకుల నిరంకుశ ధోరణితో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనస్థితిగతులు దిగజారుతున్నాయని అన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో ఆర్టీసీ ఛార్జీలు పెంచడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన ఆర్ టీసి చార్జిలు తగ్గించి, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యునికి అందే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామకుల నాగేశ్వర్రావు, శరగడం రాజశేఖర్, పెంటకోట అజయ్ బాబు, కార్తీక్ కుట్ట, రాజారెడ్డి, కాండ్రేగుల రాజు, కనకేశ్వర్రావు, మాధవరావు, బలభద్రుల రాజు తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపట్నంలో..**

ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పాలనలో, భాగంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( ఆర్టీసీ ) చార్జీలు పెంపును వ్యతిరేకిస్తూ, 66, 67, 68 వార్డుల టీడీపీ నాయకులు, కార్యకర్తలు గోపాలపట్నం పెట్రోల్ బంక్ దగ్గర వైస్సార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సత్తిరాజు, విజయ్, నమ్మి శ్రీను, మూర్తి పట్నాయక్, ప్రతాప్, కార్యకర్తలు మొదలగు నాయకులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో నిత్యావసర వస్తువుల పరిశీలన



కంచరపాలెం : పౌరశరపరాల శాఖ జోనల్ అదికారి ఐ . రాజేశ్వరి బుదవారం ఉదయం నియోజక వర్గం పరిది లో పలు అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్రాలకు సరపర అవుతున్న వివిద నిత్యావసర వస్తువుల పరిశీలన చేపట్టారు .ఈమేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిది జాకీర్ హుస్సేన్ నగర్, నరేంద్ర నగర్ , జ్యోతి నగర్ వద్ద నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం సరపర చేస్తున్న నిత్యావసర వస్తువుల నాణ్యత ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలకు వస్తున్న చిన్నారులకు , గర్భిణి బాలింతల ఎంత మోతాదులో పౌష్టిక ఆహారం అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

అదేవిదంగా ప్రభుత్వ చౌక దుకాణాల వద్ద నుండి సమాయానికి కేంద్రాలకు నిత్యావసర వస్తువులు అందుతున్నాయా లేద అన్న విషయాన్ని ఆరాతీశారు.

స్టాక్ లిస్ట్ లను శక్రమంగా నిర్వహించాలని అంగన్వాడీ వర్కర్ కు సూచించారు. కార్యక్రమంలో ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సెక్టర్ -2 సూపర్ వైజర్ తదితరులు పాల్గున్నారు.

# నేడు నగరానికి రానున్న ఎంపీ ఎం వీ వీ



విశాఖ సిటీ : 2వ దఫా పార్లమెంట్ సమావేశాలు ముగించుకొని నేటి సాయంత్రం 5:00 గంటలకు విశాఖపట్నం లోకసభ సభ్యులు ఎం వీ వీ సత్యనారాయణ వైజాగ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు.

# చంద్రంపాలెం హైస్కూల్ బాలబాలికల హవా



మధురవాడ : చంద్రంపాలెం జెడ్ పి హైస్కూల్ బాలబలికులు ఆటల్లో తమ హావ కొనసాగిస్తున్నారు ఇదే క్రమంలో పదవతరగతి విద్యార్థి, విధ్యార్థినులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కడప రైల్వే కోడూరు లో డిసెంబరు 4,5,6,తేదీలలో జరిగిన అండర్ పదిహేడు కేటగిరీలో జరిగిన పోటీలలోవిధ్యార్థి విధ్యార్థినులు కె వెంకట లక్ష్మి, ఎస్ ఎ ఆర్ వి లిఖిత్, బి ఈశ్వర గణేష్, వెండి పథకాలు, పి సత్యనారాయణ, డి సాయికిరణ్, కాంస్యపతకం గెలుచుకున్నారు, ఈసందర్భంగ స్కూల్ హెచ్‌ఎమ్ రాజాబాబు, జయప్రద, పిడి పెంటకోట రాము అధ్యాపక బృందం వీరిని అభినందించారు.

# నేటి నుండి మిరాకిల్ సంస్థలో డిజిటల్ సమ్మిట్

మధురవాడః విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని మిరాకిల్ సాఫ్ట్ వేర్ సంస్థ సీఈవో ప్రసాద్ వి లోకం అభిప్రాయపడ్డారు. బుధవారం మిరాకిల్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ లో డిజిటల్ సమ్మిట్ 2019 పై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ క్లౌడ్ మరియు ఎస్ టి పి ఐ సంయుక్త భాగస్వామ్యంతో నాలుగు రోజులపాటు ఈ సదస్సు జరగనుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాంకేతిక రంగంలో ప్రథమ స్థానం నిలబెట్టడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని అందులో భాగంగానే ఈ డిజిటల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నామని దీని ద్వారా రాష్ట్రంలో లక్ష మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగఅవకాశాలు కలుగుతాయని తెలిపారు. సాంకేతిక అవసరాలు మనచుట్టూ అలుముకొన్నయని వాటి పరిజ్ఞానాన్ని తెలుసుకొని అడుగులు వెయ్యాలని అందుకు అనుగుణంగా ఈ సదస్సును ఏర్పాటు చేశామని ఇందులో మొదటి రెండు రోజులు శిక్షణా తరగతులు ఉంటాయని 14వ తారీఖున మారథాన్ హాక్ ద్వారా ఒక సమస్యపై సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి సాఫ్ట్ వేర్ ను రూపొందించాల్సి ఉంటుందని ఇందులో 300 మందితో 37 బృందాలుగా ఏర్పడి 24 గంటల్లో పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్నారు అలాగే చివరి రోజున సంస్థల్లో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని దీనిలో ఇంజినీర్లు తో పాటు గ్రాడ్యుయేట్లు కూడా పాల్గొనవచ్చని ఇప్పటికే 2500 మంది ఆన్ లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న కచ్చా బంగారం ఎస్‌బిఐ కి అందజేత



సింహాచలం: శ్రీ సింహాద్రి అప్పన్న కు భక్తులు సమర్పించిన కచ్చా బంగారాన్ని బుధవారం నాడు సింహాచలం దేవస్థానం అధికారులు ఎస్ బి ఐ అధికారులు కు అందజేశారు. భక్తులు సమర్పించిన సుమారు 1 కేజీ 980 గ్రాముల కచ్చా బంగారంవస్తువులను ఎస్ బి ఐ అధికారులకు అందజేశారు ఈ బంగారం నకు సరిపడా దేవస్థానం నకు బాండ్లు కేటాయించనున్నారు.

ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు స్టేట్ బ్యాంక్ మేనేజర్ మెయిన్ బ్రాంచ్ విశాఖ మరియు సింహాచలం బ్రాంచ్ మేనేజర్ మరియు గోల్డ్ అప్రైజర్ దేవస్థానం ఏ ఈ ఓ వై శ్రీనివాసరావు ఇతర సిబ్బంది సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

# విజయభాను సంపాదకీయం

## పౌరసత్వ బిల్లుకు ఆమోదం

వివాదాస్పద పౌరసత్వ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. బిల్లుపై సుదీర్ఘ చర్చ అనంతరం విపక్షసభ్యుల తీవ్ర అభ్యంతరాలు, నిరసనల మధ్య 311-80 తేడాతో బిల్లుకు ఆమోదముద్ర పడింది. దీంతో పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన వేధింపులు ఎదుర్కొని 2014 డిసెంబర్ 31లోపు భారత్‌లో అడుగుపెట్టిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులను అక్రమ శరణార్థులుగా భావించబోమని హోంమంత్రి ప్రకటించా రు. వారికి పౌరసత్వం కల్పిస్తామంటూ, రేషన్‌కార్డు సహా ఎలాంటి పత్రాలు లేనప్పటికీ భారతీయ పౌరసత్వం కల్పిస్తామనటం గమనించదగినది. ప్రభుత్వం తలపెట్టిన బిల్లులో సవరణల ప్రతిపాదనలను సభ మూజువాణి ఓటుతో తిరస్కరించటం, బిల్లు విషయంలో ప్రభుత్వం ఎంత కఠినం గా వ్యవహరించదల్చుకున్నదో చెప్పకనే చెప్పింది. గతంలోనూ ఇలా ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నా అధికారపార్టీ బిల్లులను నెగ్గించుకున్న ఉదంతాలుండవచ్చు. కానీ ఈ పౌరసత్వ సవరణ బిల్లు అతి సున్నితమైనది. దేశ సామాజిక జీవనంపై, శాంతిభద్రతలపై తీవ్ర ప్రభావం చూపేది. పౌరసత్వ సవరణ బిల్లు విషయంలో బీజేపీ దశాబ్దాలుగా చెబుతున్న హిందుత్వవాదాన్ని గెలిపించుకోవటం లో చూపిన శ్రద్ధ, ప్రజల అభిప్రాయాలను గౌరవించటంలో చూపించలేదని తెలిసిపోతున్నది. ఎందుకంటే గతంలో అనేక సందర్భాల్లో బీజేపీకి మద్దతుగా నిల్చిన పార్టీలు కూడా ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశాయి. లౌకికస్ఫూర్తిని గౌరవించే పార్టీగా టీఆర్ఎస్ పౌరసత్వ బిల్లును వ్యతిరేకిస్తూ పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసింది. రాజ్యాంగంలో ప్రబోధించిన సమా నహక్కుకు ఈ బిల్లు వ్యతిరేకమైనదిగా ప్రకటించింది. పౌరగణన పట్టికను, పౌరసత్వ సవరణ బిల్లు ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తమ రాష్ట్రంలో దాన్ని అమలుచేయబోమని ప్రకటించారు. ఈశాన్య రాష్ట్రాల్లో పౌరసత్వ సవరణ బిల్లుపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపాది త చట్టం మూలంగా చొరబాటుదారులతో ఈశా న్య రాష్ట్రాల్లో జనాభా నిష్పత్తిలో తీవ్ర తేడాలు సంభవిస్తాయని భయపడుతున్నారు. ఫలితంగా ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక జీవనమే ప్రమాదంలో పడుతుందని ఆందోళన చెందుతున్నారు. అస్సాంలోనైతే ఆల్‌మోరాన్ విద్యార్థి సంఘం 48 గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బిల్లు పరిధిలో లేని మణిపూర్‌ను ఇన్నర్‌లైన్ పర్మిట్‌లోకి తెస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చినా ఈశాన్య భారతంలోని రాష్ట్రాల్లో తీవ్ర అభద్రతా భావం నెలకొన టం గమనార్హం. యాభయవ దశకంలో నెహ్రూ-పాక్ ప్రధాని లియాఖత్ అలీ ఖాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఇరు దేశాల్లో చిత్తశుద్ధిగా అమలైతే నేటి సమస్యలే ఉండేవి కావు. ఆ ఒప్పందం ప్రకా రం ఇరుదేశాల్లో ఉన్న మైనారిటీవర్గాలకు అన్నివిధాలా రక్షణలు కల్పించాలి. ప్రభుత్వ ఉద్యోగాలు, రాజకీయాలు, సాయుధ బలగాల్లో చేర్చుకోవటంతో పాటు అన్ని హక్కులు, స్వేచ్ఛలను కల్పించాలి. దేశ విభజన సమయంలో రెండుదేశాల్లో ఉండిపోయిన వారు స్వేచ్ఛగా ఇరుదేశాల్లో రాకపోకలు సాగించేలా చూడాలి. ఒక దేశం నుంచి మరో దేశానికి పోదల్చినవారికి ఇరుదేశాలూ రక్షణ కల్పించాలి. ఇలా చేసినప్పుడే ఇరు దేశాల్లోని మైనారిటీలుగా ఉన్నవారు సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ఆ ఒప్పందంలో రాసుకున్నారు. కానీ నెహ్రూ-లియాఖత్ ఒప్పంద స్ఫూర్తిని ఆ తర్వాతకాలంలో పూర్తిగా మర్చిపోయారు. మైనారిటీలు పూర్తిగా అభద్రతలో జీవించే పరిస్థితులు కల్పించటమే నేటి సమస్యకు కారణం. బీజేపీ పౌరసత్వ సవరణ బిల్లు విషయంలో ఏమి చెప్పినా వివక్షాపూరిత విధానం తెలిసిపోతూనే ఉన్నది. ఈ బిల్లు ప్రకారం 2014 డిసెంబర్ 31కి ముందు వచ్చిన అని పేర్కొన్న ప్రజా సమూహాల్లో ముస్లింలు మాత్రమే ఎందుకు లేరన్న దానికి సంతృప్తికరమైన సమాధానం ప్రభు త్వం దగ్గరలేదు. దానికి దేశం మత ప్రాతిపదికన విడిపోవటమే ప్రాతిపదిక అన్నట్లుగా మాట్లాడ టం బాధ్యతాయుత ప్రభుత్వ విధానం కాదు. నిజానికి అస్సాంతో సహా మిగతా ఈశాన్యరాష్ట్రాల్లోని వలసలన్నీ జీవనోపాధి కోసం వెతుకులాటలో జరిగినవే. మత ప్రాతిపదికన జరిగిన చొరబాట్లుగా చెప్పాలనుకోవటం సమస్యను పక్కదారి పట్టించటం. వాస్తవానికి అస్సాంతో సహా మిగతా రాష్ట్రాలన్నీ చొరబాట్లతో తమ హక్కులు, ఉద్యోగాలు కోల్పోతున్నామని మాత్రమే అంటున్నా రు. అస్సాంలోని బెంగాళీలను వారి స్వస్థలాలకు పంపించాలని అంటే పశ్చిమబెంగాల్‌కు పంపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను మతంతో ముడేసి పౌరపట్టిక, పౌరసత్వ సవరణ బిల్లుల రూపంలో మత సంబంధమైన విషయంగా బీజేపీ మారుస్తున్నది. అందుకే దేశంలోని ముస్లింలంతా ప్రభుత్వం తలపెట్టిన పౌరసత్వ సవరణ బిల్లును అనుమానిస్తున్నారు. ఈ బిల్లుతో దేశంలోని ముస్లింలకు ఏ సంబంధం లేదని ప్రభుత్వం అంటున్నప్పటికీ, పౌరసత్వం అనే దాన్ని మెడమీది కత్తిలా మార్చి ఒక సమూహాన్ని తీవ్ర అభద్రతలోకి నెట్టడంగా ముస్లిం సమాజం భావిస్తున్నది.

# ఎన్‌కౌంటర్ నిజాలను బహిర్గతం చేయండి

### సూచనలు, సలహాలతో కోర్టుకు రండి

### సుప్రీం కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌పై దాఖ లైన ప్రజా ప్రయోజన వాజ్యం (పిల్) బుధవారం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. ఎన్ కౌంటర్‌పై దర్యాప్తునకై సలహాలు, సూచనలతో రావాలని తెలంగాణ ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయ స్థానం ఆదేశాలు జారీచేసింది. అదే విధంగా ఈ కేసు విచారణకై విశ్రాంత న్యాయమూర్తులను సూచించాలని ప్రతివాదులకు సూచించింది. దిశ అత్యాచారం, హత్య కేసులో నిందితులను కాల్చి చంపి ఎన్‌కౌంటర్‌గా చెబుతున్నారని, అది బూటకపు ఎన్‌కౌంటర్ అని, ఈ ఘటనపై విచారణ జరిపించాలని ఇద్దరు సుప్రీం కోర్టు న్యాయవాదులు పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శరద్ అరవింద్ బాబ్డే స్పందిస్తూ.. ఎన్‌కౌంటర్‌పై తమకు పూర్తి అవగాహన ఉందన్నారు. రిటైర్డు న్యాయమూర్తితో ఈ కేసు దర్యాప్తు పరిశీలిస్తామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జీల జాబితాను ప్రతివాదులకు ఇవ్వాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించారు.

ఈ సందర్భంగా.. ఎన్‌కౌంటర్ కేసును తెలంగాణ హైకోర్టు చూసుకుంటుంది.. ఎన్‌కౌంటర్ వెనుక నిజాలను సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి వెలికితీస్తారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం అభిప్రాయమేమిటి అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఢిల్లీ నుంచే సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి ఎన్‌కౌంటర్ కేసు పరిశీలిస్తారని స్పష్టం చేసింది. ఈ క్రమంలో దర్యాప్తు కోసం విశ్రాంత న్యాయమూర్తి పీవీ రెడ్డిని సంప్రదించగా.. ఆయన ఇందుకు నిరాకరించారని సీజేఐ జస్టిస్ బాబ్డే తెలిపారు. దీంతో దర్యాప్తునకై సలహాలు, సూచలనలతో రావాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించిన అత్యున్నత న్యాయస్థానం... విచారణను గురువారానికి వాయిదా వేసింది. కాగా ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ డీజీపీలతోపాటు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్‌లను పిటిషనర్లు ప్రతివాదులుగా చేర్చిన విషయం తెలిసిందే. సీబీఐ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని, లేదా ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీస్ బృందంతో విచారణ జరిపించాలని విన్నవించారు.

# పెరిగిన ఉల్లి, ఆర్టీసి చార్జీలను వెంటనే తగ్గించాలి




నాతవరం : పెరిగిన ఆర్టీసి, ఉల్లి ధరలను తగ్గించాలని సిపిఐ, సిపిఎ పార్టీల ఆధ్వర్యంలో నాతవరం మండలం కేంద్రం బస్టాండ్ వద్ద బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నిత్యావసరమైన ఉల్లి ధర రూ.100 నుండి రూ.150 ఉందని, దీంతో సామాన్య ప్రజలు ఉల్లి కోనడానికే కన్నీళ్లు పెడుతున్నారు. కావున రేషన్ డిపోలో ఉల్లిని కేజీ 25 రూపాయలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా రవాణా సంస్థ ఆర్టీసి బస్సు చార్జీలు ప్రభుత్వం అధికంగా పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. వికలాంగులకు, విద్యార్థిలకు, సీజన్ టిక్కెట్లు కూడా పెరిగాయన్నారు. కావున పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డొక్క అజయ్‌బాబు, సిపిఎం మండల కార్యదర్శి అడిగర్ల రాజు, సిపిఐ నాయకులు ఎం.రాజు, కె.సోమరాజు, డి.కొండబాబు, సిపిఎం నాయకులు పి.రాజు తదితరులు పాల్గన్నారు.

# ఆట స్థలం చదును చేయడానికి చర్యలు

గొలుగొండ : గుండుపాల హైస్కూల్‌లో ఆట స్థలం చదును చేయడానికి స్థానికులు చర్యలు చేపట్టారు. మండలంలోని గుండుపాల హైస్కూల్‌లో విద్యార్థులకు క్రీడలు నిర్వహించేందుకు అనువుగా స్థలాన్ని ట్రాక్టర్‌తో చదును చేసే కార్యక్రమం చేపట్టారు. గుండుపాల గ్రామస్థులు హైస్కూల్‌ను దత్తత తీసుకొని 55 సెంట్ల స్థలాన్ని గ్రామస్థులు ఆర్థిక సహాయంతో కొనుగోలు చేశారు. ఆ స్థలాన్ని అభివృద్ధి చేసి విద్యార్థులకు క్రీడలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుమ్మిడి చిన్నబాబు, జాగు రామకృష్ణ, శివరాజ్‌కుమార్ దగ్గరుండి చదును చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.

# గుడి నిర్మాణానికి శంకుస్థాపన

నాతవరం : నాతవరం వైయస్సార్ కాలనీలో వినాయకుని గుడి నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం గ్రామ పెద్దలు, నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు కొబ్బరకాయ కొట్టి గుడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ గుడి నిర్మాణానికి గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు కరక అప్పలరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## సమకవి సమయం

### ఆడపిల్ల

ఆడపిల్ల పుట్టినప్పడే 'మైనస్' అన్న పెదవి విరుపులు
ఇవి ఏమీ తెలియని పసిపాప బోసినవ్వులు
యుక్త వయసు రాగానే మగపిల్లల మధ్యకెళ్ళొద్దని
తల్లి చీవాట్లు
చదివింది చాలులే ఆడపిల్లకు చదువెందుకని
తండ్రి అరుపులు
ఉద్యోగం చేసే ఆడవారి పట్ల
తోటివారి ఆకలిచూపులు
మగమహారాయుడిలా ఉద్యోగం చేస్తుందని
చుట్టుపక్కల వాళ్ళ సూటిపోటు మాటలు
అన్ని రంగాల్లో మగవాళ్ళతో
సమానంగా వున్నా
ఆడవాళ్ళకు తప్పలేదు ఈ బాధలు

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

# పంచాంగం

మాసం : మార్గశిర ; తిథి : అష్ఠమి రా.8.02; రేవతి రా.తె.3.26; మ.వ.3.07ల 4.45.

గురువారం 12-12-2019

**మేషం** : మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.బంధువులను కలుసు కుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్న పుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధి క్యత, ప్రయాస లెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.

**వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహా రాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

**మిథునం** : స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

**కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి.

**సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమ వుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

**కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

**తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది.

**వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

**ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శు భదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరు లతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

**మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

**కుంభం** : కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగ స్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధిక మవుతుంది.

**మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

# ఆయుర్వేదిక కళాశాల నిర్మించాలి

## మహాస్వామి వారిని దర్శించుకున్న విదేశీ ప్రతినిధులు



పెందుర్తి : దత్త జయంతిని పురస్కరించుకొని విశాఖ శ్రీ శారదాపీఠాన్ని బుధవారం విదేశీయ ప్రతినిధులు బృందం సందర్శించారు శంకరసేన ఆద్వర్యంలో దేశవిదేశాల్లో ప్రచారమవుతున్న శ్రీ శారదాపీఠం ఆధ్యాత్మిక సేవలు, కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ బృందం ఇక్కడకు వచ్చినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా పీఠాధిపతి వాక్సుద్ధి తమకు ఎంతగానో ఆశ్చర్యచకితులను చేసిందని ఉబ్బితబ్బియ్యారు. తొలుత పీఠప్రాంగణంలో గల దత్తాత్రయ విగ్రహానికి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు క్షీరాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థాన పండితుడు, దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర అర్చక అకాడమి డైరక్టర్ శ్రీ కృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ స్మార్త, శ్రోత పండితలు, వేద పండితులు పాల్గొన్నారు. అనంతరం విదేశీ ప్రతినిధుల బృందానికి పూజ్యస్వామిజీ ఆశీస్సులు అందించారు.

భారతదేశంలో ఆయుర్వేదం ద్వారా మానవాళి ఆరోగ్య పరిరక్షణ, రోగనివారణ సత్ఫలితాలు ఇస్తుడటంతో ఆరోగ్య కేంద్రాలు నెలకొలపాలని ఈ సందర్భముగా స్వామిజీ విదేశీ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. భారతీయ సనాతన ధర్మంలో వేదాలతోపాటు ఉపవేదాల్లో ఆయుర్వేదం ప్రధాన అంశమని ఈ సందర్భముగా గుర్తుకు తెచ్చారు. ఆయుర్వేద విద్యపై ఆశక్తిగల విద్యార్థులకు సరైన కళాశాల లేకపోవడంతో పూజ్యస్వామిజీ ఆశీస్సు లతో ఆయన ఆదేశానుసారంగా ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన విశాఖపట్నంలో ఆయుర్వేద కళాశాలను నిర్మించాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రతినిధులు అక్కడక్కడే ప్రకటించారు.



ప్రముఖ ఆయుర్వేదిక నిపుణులు ద్విభాష్యం శేష సత్యనారాయణ, ద్విభాష్యం కాశీవిశ్వనాథం, డా నికోల్ విల్ కిల్సన్, డా సాగర్ పాలాల్, గురుజిత కౌశల్ తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

# విద్యార్థులకు ఉచితంగా మంచి నీటి సదుపాయం



భీమునిపట్నం: స్థానిక ఎం.పి.సి.యు.పి. స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నందున స్కూల్ కి వాసవి గంగా మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు న్యాయవాది, బిజెపి నేత ఎం.సునీల్ ఉచితంగా విద్యార్థు లకు మంచి నీటి సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బుధవారం వాటర్ క్యాన్లను స్కూల్ ఉపాధ్యాయుడు ఎం.ఎస్.మహేష్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.జనార్ధన్ రావు ఎస్.నారా యణరావు, రాజ్ పురోహిత్ కుమార్, కదిరి జగన్నాథం స్కూల్ సిబ్బంది బాబు, భవాని, సత్య నారాయణ తది తరులు పాల్గొన్నారు.

# సారాను పట్టుకున్న గ్రామ వాలంటీర్లు

ఎస్.రాయవరం : మత్స్యకార గ్రామమైన బంగారమ్మపాలెంలో వాలంటీర్లు వందలీటర్ల సారాను పట్టుకుని ఎక్సైజ్‌శాఖకు అప్ప గించారు. రాత్రి పదిగంటల సమయంలో గ్రామానికి చెందిన మత్స్యకార మహిళ కారే దేముడమ్మ ఇంటివద్ద సారాను గుర్తించిన వాలంటీర్లు సంఘటితంగా తనిఖీ నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లలో నిల్వ వుంచిన వందలీటర్ల నాటుసారా దొరికింది. వెంటనే ఎక్సైజ్ శాఖ ఎస్ఐ మాధవికి సమాచారమివ్వడంతో హుటాహుటీన బంగారమ్మపాలెం చేరుకుని సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సారా పట్టుకుని అప్పగించిన వాలంటీర్లను ఎస్ఐ మాధవి, గ్రామస్తులు అభినందించారు.

**IN THE HONOURABLE COURT OF THE II CHIEF METROPOLITAN MAGISTRATE AT VISAKHAPATNAM**
**D.V.C. 04/2018**

**Between:**
**1.Surisetty Lalitha, w/o S.Rama Apparao,**
**Cell: 9866197441. ...Petitioner**
**And**
**1)** Surisetty Rama Apparao, S/o Koti Hindu, Aged 30 years, Driver cum owner of car residing at Juthada Village, backside of satyanarayana swamy temple, Govada Sivaru post, Chodavaram Mandalam, Visakhapatnam District.
Cell: 738661169,7702662519.
**2)** Surisetty Koti S/o: late Khanna, Hindu, Aged 60 years, residing at Juthada Village, backside of satyanarayana swamy temple, Govada Sivaru post, Chodavaram Mandalam, Visakhapatnam District.
**3)** Surisetty lakshmi. w/o Koti, Hindu, Aged 54 years, House wife Residing at Juthada Village, Backside of satyanarayana swamy temple, Govada Sivaru post, Chodavaram Mandalam, Visakhapatnam District, Cell.8890046654 **...Defendant.**

**NOTICE**

Please take notice that the above named Petitioner/Plaintiff has instituted the above case against you and the same stands posted to **03-01-2020** for your appearance, on that day you are personally or through Advocate shall attend before the Honorable court of the II CHIEF METROPOLITAN MAGISTRATE AT VISAKHAPATNAM D.V.C.04/2018, At Visakhapatnam at **10.30 A.M.** Failing which the matter will be heard and determined in your absence ex-parte as per LAW.
Address for service:

**Smt. Konathala Jaya**
**Sri. K. Premananda Rao**
**Sri. Anil Babu K.R.**
**Advocates.**
**Visakhapatnam.**

# సిఎంఆర్‌ఎఫ్ స్పెషల్ ఆఫీసర్‌ను కలిసిన కె.కె.రాజు



అమరావతి : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు బుధవారం అమరావతి సచివాలయంలో సి ఎం ఆర్ ఎఫ్ స్పెషల్ ఆఫీసర్ డా .శ్రీ హరికృష్ణను కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ సి ఎం ఆర్ ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

# పలు వార్డులలో ప్రజాదర్బార్



విశాఖపట్నం : దొండపర్తి పరదేశమ్మ ఆలయం వద్ద జివియంసి 15, 31, 44వవార్డులలో ప్రజా దర్బార్ నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని వారి సమస్యలను తెలిపారు. 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, 31వవార్డు అధ్యక్షుడు నాగేంద్ర, 44వవార్డు అధ్యక్షుడు ఇరోతి చిన్నకుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి శివ ప్రసాద్, కోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులు ప్రాథమిక హక్కులు




విశాఖపట్నం : ప్రతి ఒక్కరికి మానవ హక్కులు ప్రాథమిక హక్కులని, మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని మానవ హక్కుల సెల్ జాతీయ అధ్యక్షుడు కుప్పిల రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినం సందర్భంగా మానవ హక్కుల సెల్ అధ్వర్యంలో విశాఖ విజెఎఫ్‌లో మానవ హక్కుల అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాను రాను మహిళలకు రక్షణ కరువవు తోందని, మహిళల సంరక్షణ, ఆపత్కాలంలో అనుసరించ వలసిన విధానాలు, విస్తృత స్థాయిలో ప్రచారం, అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలు సమాజం పట్ల తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని, హక్కులను న్యాయబద్ధంగా చట్టపరిధిలో అనుభవించాలని పిలుపునిచ్చారు. మావన హక్కుల అవగాహన లోపిస్తే, హక్కుల ఉల్లంఘన జరిగి సమాజంలో ఆశాజనకం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మీసాల రవీంద్రకుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కదిరి రాము, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.మంగయ్యానాయుడు తో పాటు మానవ హక్కుల సెల్ ప్రతినిధులు, సంఘ సేవకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



గ్రేటర్ విశాఖ జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గాజువాకలో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, చీర, పండ్లు, స్వీట్లు, గాజులు, భోజనం, పిల్లలకు అక్షరాభ్యాసం, పలకలు, పుస్తకాలు, భోజనం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ అధ్యక్షులు గంట్యాడ శంకర్, అసోసియేషన్ మహిళా ప్రతినిధి కంపర లక్ష్మి, జి.శాంతకుమారి, జనసేన నాయకుడు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.938/2018**

Between :
State Bank of India, RACPC-1,
Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And
Bhagavathula Sai Kameswari and another ...Defendants

**SUMMONS**

To,
**DEFENDANTS :**

**D-1**: **Bhagavathula Sai Kameswari,** D/o. Chalam,
R/at. D.No.45-52-6/9, Flat No.204,
Om Vigneswara Apartment, Abid Nagar,
Akkayyapalem, Visakhapatnam-16

**D-2**: **Bhagavathula Chalam,** S/o.Hanumantha Rao,
R/at. D.No.45-52-6/9, Flat No.204,
Om Vigneswara Apartment, Abid Nagar,
Akkayyapalem, Visakhapatnam-16

Take notice that the above plaintiff has filed the above suit against you before the Hon'ble VII Addl. Senior Civil Judge, Visakhapatnam for recovery of amount basing upon loan agreement and the Hon'ble Court was pleased to order issuance of notice to you by way substituted service of summons i.e., paper publication as you have intentionally avoided service of notice. You are hereby summoned to appear before the above mentioned Court on **27-12-2019** at **10:30 A.M** in person or through an Advocate in the above case or else the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)

**K.CH.RAMA KRISHNA**
Advocate
Visakhapatnam,
**Cell : 9248731466**

## ఆర్టీసీ ఛార్జీలు రద్దు చేయాలని...

# ఉల్లి ధరలను అరికట్టాలని సీపీఎం పార్టీ రాస్తారోకో




భీమునిపట్నం : పెంచిన ఆర్టీసీ చార్జీలు రద్దు చేయాలని ఉల్లి ధరలను అరికట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తగరపువలస బైపాస్ రోడ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రవ్వ నర్సింగ్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై కక్ష గట్టినట్టు ధరలను విపరీతంగా పెంచేశాయి అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ ప్రపంచీకరణ కార్పొరేటీకరణ పేరుతో అమలు చేస్తున్న విధానం వల్ల ధరలు ముఖ్యంగా ఉల్లి ధరలు విపరీతంగా పెరిగాయని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు అన్ని రాష్ట్రాల మీద ఈ బాధ పడుతున్నాయని అన్నారు ఈరోజు రాష్ట్రంలో ఆర్టీసీ చార్జి పెరగడానికి కూడా ఇదే కారణం వలన రాష్ట్ర ప్రభుత్వం 700 కోట్ల రూపాయల భారం వేసింది అన్నారు.

పెంచిన ఆర్టీసీ చార్జీలు ఇల్లు ధరలు తక్షణమే రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు పేద మధ్యతరగతి ప్రజలపై తిరుగులేని భారాలు విచారాలు దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు ఈ విధానాలను ప్రజలు ఖండించాలి అని అన్నారు. ఈ రాస్తారోకో లో సిపిఎం కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.



శ్రీ శ్రీ సాయి సరిగమప కార్యక్రమాలకు అభినందనలు తెలుపుతూ శ్రియా మార్కెటింగ్స్ వారు పలకలు, అట్టలు, పలక పుల్లలు, పెన్సిల్స్ మాకు అందించినందుకు హృదయ పూర్వక ధన్యవాదములు

## బాదంతో క్రిస్మస్ ఆనందాన్ని వేడుక చేసుకోండి

విశాఖపట్నం: సంవత్సరంలో ఎక్కువమంది ఆసక్తిగా ఎదురు చూస్తున్న వేడుక క్రిస్మస్. దాదాపుగా వచ్చింది. ప్రపంచాన్ని క్రిస్మస్ ప్రకాశం ఆక్రమిస్తున్న వేళ పండుగను మనం అభిమానించే వారితో కలిసి ఎలా వేడుక చేసుకోవాలో వంటి పలు మార్గాలను క్రిస్మస్ ఆహ్లాదకరమైనప్పటికి రుచికరమైన, పసందైన విందు కోసం చాలా మంది ఎదురుచూస్తుంటారు. బాదంతో ఉల్లాస భరితమైనప్పటికి ఆరోగ్యవంతమైన క్రిస్మస్‌ను ఈ సంవత్సరం ఆస్వాదించవచ్చును.

## భాజపా నాలుగో వార్డు అధ్యక్షుడుగా

# సూర్యప్రకాశం నియామకం



మధురవాడ : భాజపా మహా విశాఖ నాల్గవ వార్డు అధ్యక్షుడుగా సూర్యప్రకాశం ఎన్నికైనట్టు ప్రకటించారు, బిజెపి సంస్థాగత ఎన్నికలు జరగుతున్న నేపథ్యంలో నాల్గవ వార్డు అద్యక్షుడిగా అదివారం వార్డు ఎన్నికల అధికారి వాసుపల్లి శ్రీహరి ఎన్నికల ప్రక్రియను పూర్తిచేశారు, బుదవారం అధికారికంగా ఎన్నికల అదికారి, మరియు ఎస్‌సి మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కెఎన్‌పి చక్రవర్తి, రాష్ట్ర కర్యవర్గ సబ్యులు వి దక్షిణమూర్తి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో సినియర్ నాయకులు మళ్ల రాంబాబు, ఎల్లపు ఈశ్వరరావు , సురేంద్ర కుమార్, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు అవిటితనం అడ్డురాదు

దేవరాపల్లి : ప్రతిభకు అవిటితనం అడ్డురాదని మాజీ ఎంపిపి, వై ఎస్ ఆర్ సి పి నాయకులు కిలపర్తి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని ద్రోణం రాజు ఆడిటోరియంలో వికలాంగుల హక్కుల సమితి ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. విభిన్న ప్రతిభ వంతుల సంఘం జిల్లా కార్యదర్శి గాటిరెడ్డి రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె. రమేష్ బాబు, ఎస్ ఐ. పి నరసింహమూర్తి, సమాచార ఐక్య వేదిక మండల కన్వీనర్ కేవీ. రమణ, మొల్లి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 80 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

## 3000లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం - ఆరుగురు ముద్దాయిలపై కేసులు నమోదు





పెద్దాపురం : ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ శ్రీ వీ=ఖ దాస్ వారి ఆధ్వర్యంలో జగ్గంపేట పెద్దాపురం మండలపరిధిలో దాడులు నిర్వహించి జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామపరిధిలో 20 లీటర్ ల నాటుసారాయి తో ఏలూరి ముసలయ్య అను వ్యక్తిని పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడమైనది. మరియు పెద్దాపురం మండలం జె.తిమ్మాపురం గ్రామంలో సారాయి కాపునకు తయారైన 3000 లీటర్ల బెల్లపుఊటను 60 లీటర్ల నాటు సారాయి కనుగొనడమైనది. సదరు నేరపు సొత్తు కు సంబంధించిన ముద్దాయిలు బత్తిన రమణ, పిల్లి నాగరాజు, బత్తిన దుర్గాప్రసాద్, పాలిక త్రిమూర్తులు, బత్తిన రాంబాబు అను వ్యక్తులు పరారులో ఉన్నారు. బెల్లపుఊట ను నేరస్థలం నందే ధ్వంసపరచి మొత్తం60లీటర్ల సారాయిని స్వాధీనపరచుకొన డమైనది.సదరు ముద్దాయి లపై కేసులు నమోదు చేయడమైనది. ఈ దాడుల్లో ఎంఆర్‌కె.దాస్, విజయకుమార్, కె.తాతారెడ్డి మరియు తదితర స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అపరాల సాగు పై

# రైతులకు అవగాహన

దేవరాపల్లి : మండలంలోని కొత్త పెంట గ్రామం లో క ృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరి కోత అనంతరం అపరాల సాగు పై బుధవారం అవగాహన కలుగ చేశారు. క ృషి విజ్ఞాన కేంద్రం కోండెంపూడి శాస్త్రవేత్త డాక్టర్ వి. గౌరీ మాట్లాడుతూ, మినుములో విత్తన శుద్ధి కలుపు నిర్మూలన, పురుగుల యాజమాన్యం పై శిక్షణ గురించి అవగాహన కలిగించారు. మినుము పంట విత్తనశుద్ధి 20 నుంచి 25 రోజులకు కలుపు బెడద ఎక్కువగా ఉంటే ఇమాజిత్ ఫర్ అనే కలుపు మందు ను 250 మిల్లీ లో ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు రోంగలి శంకర రావు, నీలిమ వెంకట్రావు తదితరులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడలకు

# కాశీపురం విద్యార్థి ఎంపిక

దేవరాపల్లి : మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న జామి మోహన్ అండర్ 14 విభాగంలో జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ కు అర్హత సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి సింహాచలం నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవలే వి మాడుగుల లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జామి మోహన్, గొర్లి లక్ష్మణరావు విద్యార్థులు ఈ క్రీడలలో సత్తా చాటారని ఇందులో అద్భుత ప్రతిభ కనబరిచిన మోహన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా ఆనందదాయకం వారికి క్రీడలలో మంచి తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు రంగిశింగి లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయుల బృందం వారిని అభినందించారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడిమివలస పాఠశాల విద్యార్థులకు స్వెటర్లు మరియు పాదరక్షలు పంపిణీ






అనంతగిరి : మండలంలో గల కొండిబ పంచాయతీ నడిమి వలస మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చెప్పులు, స్వెటర్లు, చార్ట్ లు, విశాఖ పట్నం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుచ్చిరాజు, సుధారాణి, గారి చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్య క్రమంలో అనంతగిరి మండల విద్యా శాఖ అధికారి ఎల్.బి. వెంకట్రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం చేయటం చాలా ఆనందంగా ఉందని ఇంకా మరిన్ని సేవా కార్య క్రమంలో చేయాలని వారు కోరారు.

ఈ కార్య క్రమంలో లైన్స్ మెంబర్, జగన్నాథం, మధుసూదన్, మూర్తి, పాఠ శాల ఉపాధ్యాయులు మల్లేశ్వరం రాంప్రసాద్, మహేశ్వరి, విజయ, చిన్న తల్లి, మరియు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జాతీయ ప్రేరణా సదస్సు




భీమునిపట్నం: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సూక్ష్మ, చిన్న, మద్యతరగతి వ్యవస్థాపక సంస్థ, అవంతి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన జాతీయ పారిశ్రామిక ప్రేరణా సదస్సు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ క్వాయిర్ బోర్డు మేనేజర్ ఎస్.హెచ్ వెంకట్రామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నూతన పరి శ్రమలు స్థాపనకు యువతకు ప్రేరణ కల్పించుటకు కేంద్ర ప్రభుత్వం ఎం.ఎస్.ఎం.డి, ఎన్.ఆర్. డి.సి,డిఐసి వంటి అనేక సంస్థల ద్వారా పధకాలను చేపడు తుందని చెప్పారు. అంతేకాకుండా విద్యార్థులలో వినూత్న ఆలోచనలు వెలికి తీయుటకు అనేక శిక్షణా,అవగాహనా సదస్సులు చేపడుతున్నట్లు చెప్పారు.ప్రతీ ఇంజనీరింగ్ విద్యార్థి వినియోగించుకొని స్వయం ఉపాధి పొంది, నూతన పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఉద్యోగ అవకాశాలు కల్పించి,దేశ ఆర్థిక అభివృద్ధి కి తోడ్పడాలనీ అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా శాస్త్రవేత్త డా. బి. నంజీరా గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎం.ఇ అసిస్టెంట్ మేనేజర్ అప్పికొండ శ్రీను,కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్.వి గణేష్,డైరెక్టర్ శ్రవణ్ కుమార్, సెక్రటరీ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల భావోద్వేగ విద్యా విధానం అనుసరణీయం

**- గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆంగ్లభాష నైపుణ్యం సాధించాలి**

**- స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి**

విశాఖసిటీ : గురుకుల విధానంతో కూడిన భావోద్వేగ మిళిత మైన విద్యా విధానం అనుసరణీయమని శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి అన్నారు. బుధవారం చినముషిడివాడలోని శారదాపీఠంలో 'హెూలిస్టిక్ ఎమోషనల్ ఎడ్యుకేషన్-ఇంగ్లీష్ స్కిల్స్ ఫర్ రూరల్ స్టూడెంట్స్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. పుస్తక రచయితలు ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్, పరిశోధక విద్యార్థిని వేదుల సుష్మితలను అభినందించారు. ఉపాధ్యాయులు- విద్యార్థుల మధ్య భావోద్వేగ సంబంధం ఆంగ్ల భాష అభ్యసనానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో అమలు జరుపుతున్న ఆంగ్ల మాధ్యమం గ్రామీణ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు భావ నైపుణ్యాలను కలిగి ఉండాలన్నారు. తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేద, మధ్యతగతి విద్యార్థులు ఆంగ్ల ప్రావీణ్యాన్ని పెంపొందించే దిశగా చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ తీర్చిదిద్దిన నూతన విధానాలను అభినందించారు. ఇటువంటి విధానాలను పాఠశాలల్లో అమలు చేయాలని స్వామీజీ సూచించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్వామి స్వరూపానంద

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

**- ఉగాది నాటికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని వీజెఎఫ్ వినతి**

**- జీవో నంబర్ 2430పై అధ్యయనం చేయండి**



విశాఖపట్నం : రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు తమవంతు కృషి చేస్తామని ఢిల్లీలో ఏపీ ప్రభుత్వ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయిరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఢిల్లీలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎదుర్గారావులు జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలను విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఉగాది నాటికి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అందుకు సంబంధించిన విధి విధానాలు రూపొందించే విధంగా చర్యలు చేపట్టాలని విజయసాయిరెడ్డిని కోరారు. అదే విధంగా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్. 2430పై మరోసారి అధ్యయనం చేయాలని వీరు అభ్యర్థించారు. చిన్న పత్రికలను ఆదుకోవాలని కోరారు. వీజెఎఫ్ వినతిలపై విజయసాయిరెడ్డి సానుకూలంగా స్పందించారు. దశల వారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీజెఎఫ్ కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు పాల్గొన్నారు. తదుపరి విజయ సాయిరెడ్డిని వీరు ఘనంగా సత్కరించి సింహాద్రినాథుడి పోటోను అందజేశారు.

**పోర్టు క్యాజువల్ కార్మికులకు న్యాయం చేస్తాం:** విశాఖపోర్టు ట్రస్టు క్యాజువల్ కార్మికులకు న్యాయం చేస్తామని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ మేరకు పోర్టు ట్రస్టు మాజీ సలహాదారు గంట్ల శ్రీన ుబాబు ఇప్పటి వరకు క్యాజువల్ కార్మికులకు సంబంధించిన పరిణామాలు తెలియజేశారు. కేంద్రమంత్రి మాండవీయను విశాఖ ఎంపీ ఎంవివి ద్వారా మూడుసార్లు కలిసి అవసరమైన వివరాలు అందజేసినట్లు తెలిపారు. అయితే ఈ సమస్యను పరిష్కరిం చేందుకు త్వరలోనే అవసరమైన విధంగా అందరితోనూ మాట్లాడుతానని ఆయన పేర్కొన్నారు.

## భవితా కేంద్రను ప్రొఫెసర్ రికార్డో ఎర్నాండేజ్ సందర్శన

భీమునిపట్నం: స్థానిక భీమిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణ లో ఉన్న భవితా కేంద్రం ను అమెరికా టెక్సాస్ యూనివర్సిటీ నుండి ప్రత్యేక విద్యా నిపుణుడు ప్రొఫెసర్ రికార్డో ఎర్నాండేజ్ సందర్శించారు. భవితా కేంద్ర పిల్లల బోదించే విదానంను అడిగి తెలుసు కున్నారు.ప్రతీ విద్యార్థి తోను ఎక్టివిటి చేయించి వారిలోని నిపుణత అభివృద్ధి ని పరిక్షించి సంతోషం వ్యక్త పరచారు.అనంతరం విద్యార్థులకు పెన్సిల్స్ చాక్లెట్లు పంపిణి చేసారు. ఇందులో ఇమ్మానియల్ చారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ పి జార్జి సూర్య కుమార్, ప్రొఫసెర్, జార్జి రాజ్ కుమార్,సిహెచ్ గంగా మని, పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి

**- ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్.శోభారాణి**




విశాఖపట్నం : డాబాగార్డెన్స్ దరి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విశాఖ మీడియా సర్వీసెస్ అన్నపూర్ణ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్.శోభారాణి హాజరైనారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ విద్యార్థి దశనుంచే ప్రతి ఒక్కరికీ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించామన్నారు. మానవాళి మనుగడకు విఘాతం కలిగించే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని కోరారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన శ్రీ అన్నపూర్ణ ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ ఎం.డి. వై.నారాయణరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతం భూమాతకు శాపమన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు బాధ్యత వహించి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని దానిని వృథా చేసుకోకుండా విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. సోషల్‌మీడియా క్లబ్ రాష్ట్ర కార్యదర్శి సన్‌మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయంపైన చక్కని అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటు వంటి విచారకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని అవి పునరావృతం కాకుండా చక్కని ప్రణాళికలు వేసుకొని జీవించాలన్నారు. అనంతరం క్లాత్ బ్యానర్‌పై తొలి సంతకాన్ని మహిళా కళాశాల డిగ్రీ ప్రిన్సిపాల్ డా॥ ఎస్.శోభారాణి చేయగా తదుపరి అతిథులు ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు అందరూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్‌దేవ్, ఎన్‌సిసి కో-ఆర్డినేటర్ కె.సుధ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సోషల్ మీడియా క్లబ్ రాష్ట్ర కార్యదర్శి సన్ మూర్తి, ఎం.కె.ఎం.మోహన్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీలా ప్రజలను మోసం చేసే పాలన కాదు

**- సీఎం జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షము**

**- మాజీ మంత్రి అయ్యన్న విమర్శపై... ప్రభుత్వ విప్ బూడి మండిపాటు**



దేవరాపల్లి : చంద్రబాబు పాలనలో ప్రజలను మోసం చేసేలా కాకుండా వైఎస్ఆర్‌సిపి హయంలోముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని తారువ గ్రామం ఆయన స్వగృహం వద్ద బుధవారం స్థానిక విలేకర్లు సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయా లకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందేలా పరితపించించిన వై ఎస్. జగన్మోహనరెడ్డి పాలనను విమర్శించే నైతికహక్కు అయ్యన్న పాత్రుడుకు లేదన్నారు. ఎన్నికల మేనిఫెస్ట్ ప్రకారం అందరికీ పధకాలు చేరేలా పని చేస్తున్నారు తప్ప, చంద్రబాబు లాగా జన్మభూమి కమిటీలు వేసి పసుపు తమ్ముళ్లుకు, పార్టీ నాయకులకు దోసిపెట్ట లేదన్నారు. ఐదు ఏళ్ళు మాజీ మంత్రిగా, పార్టీ నాయకులుగా ఉండి రాష్ట్ర ప్రజలకు, సొంత జిల్లాకు ఏమి చేశారని ఆరోపించారు. సి ఎం. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు కొత్తగా, రోజుకొక్క ఆలోచ నతో ప్రజలకు ప్రయోజనం కలిగేలా పథకాలను రూపకల్పన చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు పదేళ్ల తండ్రి, కొడుకులు కలిసి దోసుకున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, బూరె బాబు రావు, వై సి పి దేవరాపల్లి, కె. కోటపాడు మండలాల పార్టీ అధ్యక్షులు కర్రి సత్యం, రెడ్డి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



శాసనసభలో ప్రతిపక్షానికి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం, సస్పెన్షన్‌కు గురైన తెదేపా సభ్యుడికి ప్రత్యేకంగా సీటు కేటాయించడం, తదితర అంశాలలో జరుగుతున్న సభా సంప్రదాయాల ఉల్లంఘనలను పేర్కొంటూ, ప్రజాస్వామ్య విధానాలను కాపాడాలని టిడిఎల్పీ నేతలు స్పీకర్ కు వినతి పత్రం అందచేశారు.

## సీఎం జగన్ మహేశ్వరి, వర్షిణికి అభినందనలు



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు బుధవారం కలిశారు. ప్రకాశం జిల్లా పెద్దపవని బాలయోగి పాఠశాల చెందిన పదో తరగతి విద్యార్థిని సీహెచ్ మహేశ్వరి, విశాఖకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని వర్షిణికి ముఖ్యమంత్రి అభినందలు తెలిపారు. వ్యవసాయ రంగంలో పరిశోధనలపై గత ఏడాది నీతి అయోగ్, బెటర్ ఇండియా సంయుక్తంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో 1600 ప్రాజెక్టులు ప్రదర్శనకు రాగా, ఏపీ నుంచి భారత్ తరపున రష్యాకు ఎంపికైన విద్యార్థుల్లో వీరిద్దరూ ఉన్నారు. ప్రొటోటైప్స్ ఆన్ క్యాటిల్ డిమేజి అలర్ట్ సిస్టమ్, మల్టిపర్పస్ అగ్రికల్చర్ రోబోను ఈ విద?్యర్థులు రూపొందించారు. డీప్ టెక్నాలజీ లెర్నింగ్, ఇన్నోవేషన్ శిబిరంలో భాగంగా రష్యాలో పదిరోజుల పాటు ఇన్నోవేటింగ్ టెక్నాలజీపై మహేశ్వరి, వర్షిణి శిక్షణ పొందారు. అలాగే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలిసి తమ ప్రాజెక్ట్‌లను వివరించారు. రష్యా పర్యటను విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులను ముఖ?్యమంత్రి అభినందించి సన్మానించారు. వారిద్దరికీ చెరో లక్ష రూపాయల ఇన్సెంటివ్ చెక్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పి.విశ్వరూప్, మంత్రి కన్నబాబు, కల్నల్ వి.రాములు (సెక్రటరీ, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్) పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు

**- వారణాసి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో దత్తాత్రేయునికి పంచామృతాభిషేకాలు**



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో దత్త జయంతి ని పురస్కరించుకుని స్థానిక సుబ్బరాయపురంలో దత్తాత్రేయుని ఆలయంలో బ్రహ్మవిష్ణు మహేశ్వర త్రిమూర్త్యాత్మక స్వరూపుడైన శ్రీ గురు దత్తాత్రేయుని కి ఆలయ అర్చకులు వారణాసి. సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఉదయం విఘ్నేశ్వర పూజ, పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సహస్ర నామాలతో బిల్వార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో భమిడిపాటి రామకృష్ణ, మహేంద్రవాడ సత్యసాయి జగదీష్ శర్మ, వారణాసి రాంబాబు శర్మ, వారణాసి సుబ్రహ్మణ్య శర్మ తదితరులు నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొని దత్తాత్రేయుని అనుగ్రహాన్ని పొందారు.

దత్త నామ స్మరణలతో ఆలయం మారుమ్రోగింది. అభిషేకములు అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# 16న సత్యదేవుని మెట్లోత్సవం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా 16వ తేదీ సోమవారం శ్రీ సత్యదేవుని మెట్లోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఆరోజు శ్రీ సత్యదేవుడు,అమ్మవార్ల ఉత్సవమూర్తులను సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు ఊరేగింపుగా మెట్ల మార్గముగా కొండదిగువకు తీసుకువస్తారు.అనంతరం తొలిపాంచా వద్ద గల కనకదుర్గ అమ్మవారి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో ఘనంగా ఊరేగిస్తారు.అనంతరం రత్నగిరి మెట్ల దారిలోని ప్రతిమెట్టుకు పసుపు, కుంకుమ పెట్టి హారతి వెలిగిస్తూ,పల్లకీపై స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా ప్రధానాలయానికి చేరుస్తారు.కావున యావన్మంది భక్త జనులు శ్రీ స్వామివారి మెట్లోత్సవం పాల్గొని శ్రీ స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.



**డిసిసిబి ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామంత్రి ధర్మాన క్రిష్ణ దాస్, శాసన సభ్యులు కంబాల జోగులు, విశ్వాసరాయి కళావతి, రెడ్డి శాంతి ఉన్నారు**

# వాతావరణ, సముద్ర శాస్త్ర నిపుణులు సమిష్టిగా పనిచేయాలి

- రాడార్ మీటియరాలజీలో పరిశోధనలకు సహకారం
- విపరీత వాతావరణ పరిస్థితులను ముందుగా అంచనా వేయాలి
- కేంద్ర భూవిజ్ఞాన శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం.రాజీవన్



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : వాతావరణ, సముద్ర అధ్యయన శాస్త్ర నిపుణులు సమిష్టిగా పనిచేయాలని భారత భూవిజ్ఞాన శాస్త్ర విభాగం కార్యదర్శి డాక్టర్ ఎం.రాజీవన్ అన్నారు. బుధవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో నిర్వహిస్తున్న ట్రాపికల్ మెట్రాలజీ 2019(ట్రాప్‌మెట్) సదస్సును ఆయన ప్రారంభించారు. ఏయూ, ఇండియన్ మీటియరాలజీ సొసైటీ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. 23 సంవత్సరాల అనంతరం ఏయూ ఈ సదస్సుకు ఆతిధ్యం ఇస్తోంది. అనంతరం మాట్లాడుతూ విభిన్న శాస్త్ర నిపుణులు సమన్వయంతో పనిచేయడం వలన మరింత ఖచ్చితమైన ఫలితాలను పొందడం సాధ్యపడుతుందన్నారు. పిడుగులు పడటాన్ని ముందుగా గుర్తించి ప్రాణనష్టం నివారించడం, ప్రస్తుతం రాడార్ మెటీయరాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ రంగాలలో పనిచేస్తూ అవసరమైన ప్రోత్సాహాన్ని, పరిశోధనలను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. విపతీర వాతావరణ పరిస్థిలను ముందస్తుగా గుర్తించే దిశగా పరిశోధనలు సాగుతున్నాయన్నారు.

భోపాల్ కేంద్రంగా వంద ఎకరాల్లో స్పేస్ అబ్జర్వేటరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామ, రైతు క్షేత్ర ఆధారితంగా ముందస్థు సూచనలు అందించే దిశగా పనిచేయడం జరుగుతోందన్నారు.

ఐఎండి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.మహాపాత్ర మాట్లాడుతూ విపత్తుల సమయంలో ప్రాణనష్టం లేకుండా నియంత్రించడం లక్ష్యంగా తమ సేవలను విస్తృతం చేస్తున్నామన్నారు. ఐఎండి విజన్ డాక్యుమెంట్‌ను తీర్చిదిద్దామని, రానున్న దశాబ్ద కాలంలో జరపాల్సిన అభివృద్దిని దీనిలో చేర్చామని వివరించారు. వాతావరణ, వ్యవసాయ, సముద్ర, పట్టణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విభిన్న కోణాలలో పనిచేస్తూ సమాచారాన్ని ప్రజలకు అందించడం జరుగుతోందన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూలో పోస్ట్‌డాక్టరల్ ఫెలోల నోటిఫికేషన్ త్వరలో జారీచేస్తామని దీనిలో మీటియరాలజీ విభాగానికి తగిన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. వర్సిటీలో 20 ఎకరాల్లో సైన్స్‌పార్క్‌ను ఏర్పాటు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. డిఎస్‌టి సలహాదారు డాక్టర్ అఖిలేష్ గుప్త మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 450 విద్యా, పరిశోధన కేంద్రాలు వాతావరణం ఆధారిత అంశాలపై పనిచేస్తున్నాయన్నారు.

సర్‌గిల్బర్ట్ వాకర్ మెడల్‌లు ఆర్.ఎన్ కేశవ మూర్తికి ప్రధానం చేశారు. సదస్సు ప్రత్యేక సంచికను, కేశవ మూర్తిరచించిన పుస్తకాన్ని రాజీవన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎంఎస్ ఫెలో, బెస్ట్ రీసర్చర్, యంగ్ సైంటిస్ట్ అవార్డులను పలువురికి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఐఎంఎస్ అద్యక్షులు డాక్టర్ ఎస్.కె దాస్, కార్యదర్శి డాక్టర్ డి.ఆర్ పట్నాయక్, కన్వీనర్ ఎస్.ఎస్.వి.ఎస్ రామక్రిష్ణ, విభాగాధిపతి డాక్టర్ పి.సునీత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో దేశ విదేశాల నుంచి శాస్త్రవేత్తలు, వాతావరణ శాస్త్ర నిపుణులు పాల్గొన్నారు.



# అసైన్డ్ భూములపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

అమరావతి: సీఆర్డీఏ పరిధిలోని రాజధాని అసైన్డ్ భూములకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలో కొనుగోలు చేసి ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన అసైన్డ్ భూములకు రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్ల కేటాయింపు రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో అసలైన అసైన్డ్ దారులకు ప్రభుత్వ నిర్ణయం భారీ ఊరటనిచ్చింది. అసలైన అసైన్డ్‌దారులకు నివాస, వాణిజ్య ప్లాట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ నిర్ణయించింది. ఫిబ్రవరి 17,2016న జీఓఎంఎస్ 41 ప్రకారం ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన అసైన్డ్ భూములకు రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్ల కేటాయింపు రద్దు చేస్తూ... ఏపీ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్)1977 నాటి చట్టాన్ని ఉల్లంఘించారన్న మంత్రివర్గం..అసలైన అసైన్డ్‌దారులకు రెసిడెన్షియల్, కమర్షియల్‌పాట్లు కేటాయించాలని నిర్ణయించింది. కాగా గత ప్రభుత్వ నిర్ణయంతో అసలైన అసైన్డ్ దారులకు నష్టం కలిగిన విషయం తెలిసిందే.

**కేబినెట్ కీలక నిర్ణయాలు**

బుధవారం సాయంత్రం సమావేశమైన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మహిళలు, చిన్నారులకు అండగా చరిత్రాత్మక బిల్లుకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఇటీవల దిశ సహా రాష్ట్రంలో చోటుచేసుకున్న ఘటనల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. (ఆంధ్రప్రదేశ్ దిశ యాక్ట్ పేరుతో కొత్త చట్టం)ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) చట్టం 2019 ( ఏపీ దిశ యాక్ట్) మరియు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ కోర్టు ఫర్ స్పెసిఫైడ్ అఫెన్సెస్ అగైనెస్ట్ విమెన్ అండ్ చిల్డ్రన్ యాక్ట్ 2019కి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయాలపై సమీక్ష, పర్యవేక్షణలకు బలోపేతమైన యంత్రాగం ఏర్పాటు చేయడానికి కొత్త శాఖ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.సకాలంలో లక్ష్యాలను సాధించడానికి ఇతర శాఖలతో సమన్వయం చేసుకునే దిశగా అడుగులు వేసింది. ఉద్యోగులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతోపాటు వారిలో లక్ష్యాలపై స్పష్టత తీసుకురావడం, భాగస్వామ్యంద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టడమే ఉద్దేశంతో కొత్త శాఖను ఏర్పాటు చేసింది. ప్రభుత్వంలో ఏపీఎస్ ఆర్టీసీ విలీనం కొరకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటుకు అనుమతి. రవాణా, రోడ్లు రహదారులుభవనాలశాఖలోనే ఈ విభాగం ఏర్పాటు కనుంది. ఏపీఎస్ ఆర్టీసీలో వివిధ కేటగిరీల్లో ఉన్న 51,488 మంది ఉద్యోగుల సంఖ్యకు తగినట్టుగా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో పోస్టుల ఏర్పాటుకు కేబినెట్ అంగీకరించింది. ఆర్టీసీలో ప్రస్తుతం ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవల కొనసాగనున్నాయి. కాపు ఉద్యమం సందర్భంగా నమోదైన కేసుల ఉపసంహరణకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తుని ఘటన సహా కాపు ఉద్యమం సందర్భంగా నమోదైన కేసుల ఉపసంహరణకు ఆమోదం తెలిపింది. అలాగే భోగాపురం భూసేకరణ సందర్భంగా నమోదైన కేసులను ఎత్తివేయాలని నిర్ణయం వైఎస్సార్ పెన్షన్ కానుక మార్గదర్శకాలకు మంత్రివర్గం ఆమోదంతో పాటు గతంలో ఉన్న మార్గ దర్శకాలను సవరించిన సవరించింది. గ్రామీణ ప్రాంతాల్లో నెల ఆదాయం రూ.10వేల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.12లోపు ఆదాయం ఉన్నవారికి వైఎస్సార్ పెన్షన్ కానుక వర్తించనుంది. గతంలో కన్నా.. నెలవారీ ఆదాయపరిమితి పెంపు. మూడు ఎకరాల పల్లం లేదా, 10 ఎకరాల్లోపు మెట్ట లేదా రెండూ కలిపి 10 ఎకరాల్లోపు ఉన్నవారికి వైఎస్సార్ పెన్షన్ కానుక వర్తిస్తుంది. సొంతంగా కారు ఉన్నవారు అనర్హులు. ట్యాక్సీ, ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నవారికి మినహాయింపు. పట్టణ ప్రాంతాల్లో 750 చదరపు అడుగుల్లోపు ఇల్లు ఉన్నవారు అర్హులు. కుటుంబంలో ఆదాయపు పన్ను చెల్లించేవారు అనర్హులు. ఆంధ్రప్రదేశ్ జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం. రూ. 101 కోట్లతో షేర్ క్యాపిటల్‌తో ఏర్పాటు. ఆంధ్రప్రదేశ్ మిల్లెట్‌బోర్డు చట్టం 2019 ముసాయిదాకు కేబినెట్ ఆమోదం. కరవు, వర్షభావ ప్రాంతాల్లో చిరుధాన్యాల సాగును పెంచేందుకు బోర్డు ఏర్పాటు.

చిరుదాన్యాల బోర్డులు ఏర్పాటు ముసాయిదా బిల్లులకు ఆమోదం. అలాగే ఏపీ సివిల్ సప్లై%స్ కార్పొరేషన్ రుణ పరిమితి మరో రూ.3వేల కోట్లు పెంచేందుకు అంగీకారం. ప్రస్తుతం ఉన్న పరిమితి రూ.22వేల కోట్లు ఇక ఆంధ్రప్రదేశ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ సవరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే అక్రమంగా మద్యాన్ని తయారు చేసినా, విక్రయించినా, రవాణా చేసినా కఠిన శిక్షలకు ఉద్దేశించిన బిల్లు ముసాయిదాకు మంత్రివర్గం ఆమోదించింది. ఈ నేరాలను నాన్ బెయిలబుల్ కేసులుగా పరిగణిస్తున్న బిల్లు. 6నెలల నుంచి ఐదేళ్ల వరకూ జైలు శిక్ష. మొదటిసారి పట్టుబడితే జరిమానా రూ.2 లక్షలు, రెండోసారి పట్టుబడితే జరిమానా రూ.5 లక్షలు.బార్లలో మద్యం అక్రమాలకు పాల్పడితే లైసెన్స్ ఫీజు కన్నా 2 రెట్లు జరిమానా, రెండోసారి తప్పు చేస్తే లైసెన్స్ రద్దు. ఆంధ్రప్రదేశ్ టాక్స్ ఆన్ ప్రొఫెషన్స్, ట్రేడ్స్, కాలింగ్స్ అండ్ ఎంప్లాయిమెంట్ అమెండమెంట్ బిల్ 2019కు



కేబినెట్ అంగీకారం తెలిపింది. అలాగే వీఓఏ, సంఘమిత్ర, యానిమేటర్ల జీతాల పెంపుదలకు మంత్రివర్గం అంగీకారం. వారికి రూ.10వేల చొప్పున జీతాలు పెంచుతూ ఇటీవలే నిర్ణయం. తాజా నిర్ణయంతో 27,797 మందికి లబ్ధి. ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సొసైటీస్ (ఏపీసీఎస్) చట్టం 1964లో సెక్షన్ 21ఎ (1) (ఇ) సవరణకు ఆమోదం. చిత్తూరుజిల్లా ఏర్పేడు మండలం పంగూరు గ్రామంలో 15 ఎకరాల 28 సెంట్ల భూమి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఏపీఐఐసీకి కేటాయింపునకు అంగీకారం. అన్ని పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిచేస్తూ రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది నుంచి 1 నుంచి 6వ తరగతి వరకూ ఇంగ్లిషు మాధ్యమంలో బోధన.తదుపరి సంవత్సరాల్లో ఒక్కో ఏడాది ఒక్కో తరగతి చొప్పున ఇంగ్లిషు మాధ్యమంలో బోధన తప్పనిసరి. ఏపీ స్టేట్ యూనివర్శిటీ యాక్ట్‌లో సవరణలతో పాటు, వైఎస్సార్ జిల్లాలో వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు. యూనివర్శిటీలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, కాలేజ్ ఆఫ్‌ఫైన్ ఆర్ట్స్ ఏర్పాటు. రెండు కాలేజీల్లో ఐదు విభాగాలు.

ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ లేదా ఆయనచే నియమించబడిన వ్యక్తి అన్ని యూనివర్శిటీల్లో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా నియామకానికి ఆమోదం తెలిపింది. అలాగే కర్నూలులో క్లస్టర్ యూనివర్శిటీ ఏర్పాటుకు నిర్ణయం. సిల్వర్ జూబ్లీ డిగ్రీకాలేజీ, కేవీఆర్ గవర్నమెంట్ డిగ్రీకాలేజీ, గవర్నమెంట్ డిగ్రీకాలేజీలను విలీనం చేస్తూ క్లస్టర్ యూనివర్శిటీగా ఏర్పాటు చేసేందుకు ఆమోదం. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక విభాగం కమిషన్ ఛైర్మన్ గా వంగపండు ఉష నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

# మా పిల్లలకు ఇంగ్లీషు భాషే కావాలి -విద్యార్థుల తల్లిదండ్రులు

కాట్రేనికోన : ఇప్పటి వరకూ ఎన్ని పథకాలు ప్రవేశ పెట్టిన అవి ఎమ్మెల్యేను అడ్డుపెట్టుకుని తమ పార్టీ నేతలకే పరిమితమయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం లో విద్యను అందించే నిర్ణయం కుల,మత, వర్గ బేధం లేకుండా అందరి విధ్యార్థులకు వర్తిస్తుంది. కాట్రేనికోన మండల వ్యాప్తంగ సర్వే ప్రకారం విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంగ్లీషు భాషల్లో చదువు ముఖ్యమని చెబుతున్నారు. తెలుగు భాష పట్ల గొప్పగా చెప్పగా మీపిల్లలు ఏ స్కూల్ ల్లో చదువుతున్నారు? అని ప్రశ్నిస్తున్నారు. మీ పిల్లలు మరియు రాజకీయ నాయకులు పిల్లలు ఇంగ్లీషు మీడియం లో విద్యను చదువుతుంటే మరి మా పిల్లలు తెలుగు భాష లోని చదవాలా? అని ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని పేదలు స్వాగతిస్తున్నారు. తమకు న్యాయం జరుగుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాఠశాలల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో రహదారులు ప్రక్కనే ఉన్నటువంటి పాఠశాలల వద్ద స్పీడ్ బ్రేకేర్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. తమ పిల్లలు పాఠశాలలో చదువుతున్నప్పటికీ పాఠశాల రోడ్డు ప్రక్కనే ఉండటంతో భయాందోళనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ వదిలే సమయానికి విధ్యార్థులు రోడ్లపైనే బస్సులు ఎక్కేందుకు వస్తుంటారు. అయితే ఎక్కువగా వాహనాలు రాకపోకలు సాగించే వారు అదే సమయంలో ఎక్కువగా ఉంటారు. స్పీడ్ బ్యాకర్స్ ఏర్పాటు చేస్తే వాహన దారులు తమ వాహనాలను తక్కువ వేగంతో నడిపే అవకాశం ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయం పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కార్పొరేషన్ ఋణాలు కోసం నిరుద్యోగులు ఎదురుచూపు

కాట్రేనికోన : ప్రస్తుతం కార్పొరేషన్ ఋణాలుకు ఇంటర్వ్యూ లు ముగిసిన నేపథ్యంలో మండల యువత తమకు లోన్స్ ఎప్పుడు వస్తాయని ఎదురు చూస్తున్నారు.కాట్రేనికోన మండలం లో నిరుద్యోగుల కు ప్రభుత్వం సబ్సిడీ తో కలిపి ఇస్తున్న కార్పొరేషన్ ఋణాలు కు సంబంధించిన ఇంటర్వ్యూ లు పూర్తైనప్పటికీ నిరుద్యోగుల కు లోన్స్ తమకు వస్తాయనే నమ్మకం తక్కువ అనే చెప్పాలి.గతంలో చెయ్యేరు గ్రామంలో బ్యాంకు ఆఫ్ బరోడా కు ధరఖాస్తులు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ఒబిసి ఇబిసి అభ్యర్థులకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అప్పారావు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరిగింది.ఈ ఇంటర్వ్యూలకు సదరు అన్ని కార్పొరేషన్లు కలిపి 620 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 530 మంది మాత్రమే హాజరయ్యారు. 90 గైర్హాజర్ అయ్యారు. లోన్స్ కు ధరఖాస్తులు చేసి తమకు లోన్స్ రావని గైర్హాజర్ అయ్యారా? లేక వివిధ కారణాల వల్ల గైర్హాజర్ అయ్యారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏది ఏమె%నా నిరుద్యోగులు మాత్రం తమకు లోన్స్ ఎప్పుడు వస్తాయనే ఎదురు చూస్తున్నారు.



# నేరుగా రైతుల వద్ద నుండి విరివిగా ధాన్యము

విశాఖపట్నం: విశాఖపట్నం జిల్లాలో 2019-20 సంవత్సరంనకు ఖరీఫ్ పంట కాలములో రైతుల వద్ద నుండి విరివిగా ధాన్యమును సేకరించుటకు నిర్ణయించడమైనది. జిల్లాలో 55 ధాన్యం కొనుగోలు కేంద్రములు ఎంపిక చేయబడినవి. అవి వెలుగు ద్వారా (5) చోడవరం, యలమంచిలి, నాతవరం, నర్సీపట్నం, పద్మనాభం కొను గోలు కేంద్రాలు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ద్వారా (50) అనగా ఆనందపురం, వేములవలస, సబ్బవరం, కశిం కోట, సి.హెచ్.ఎన్.అగ్రహారం, నామవరం, గొడిచేర్ల, వేంపాడు, యస్. రాయవరం, దిమిలి, మునగపాక, తిమ్మరాజుపేట, కొత్తకోట, వేముల పూడి, కె.కోటపాడు, ములకలాపల్లి, చౌడవాడ, యం. అలమండ, దేవరాపల్లి, కలిగొట్ల, చీడికాడ, పి.కె.గూడేం, నాతవరం, రావికమతం, వి.ఆర్.ఆర్.పేట, బుచ్చయ్యపేట, ఒమ్మలి, వడ్డాది, మాడుగుల, బంగారుమెట్ట, యం.కె.వల్లపురం, వీరనారాయణం, వి.వి.అగ్రహారం, యం.కోడూరు, కింతలి, కె.జె.పురం, గోవాడ, గవరవరం, లక్ష్మీపురం, లక్కవరం, డి.సూరవరం, జన్నవరం, భాందేవపురం, పద్మనాభం, రెడ్డిపల్లి, పాడ్రంగి, రోలుగుంట, మజ్జి వలస, చోడవరం, కొయ్యూరు లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎంపిక చేయబడినవి. ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర పర్యాటక శాఖామాత్యులు వారు పద్మనాభం గ్రామంలో వెలుగు సంఘం వారిచే నిర్వహించబడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిం చడమైనది. సార్వా పంట కాలమునకుగాను ధాన్యము మద్దతు ధర ముతక (కామన్) రకానికి క్వింటాలుకు రూ.1815/-లు, మేలు రకము (గ్రేడ్-ఎ) క్వింటాలుకు రూ.1835/-లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడమైనది. రైతులు పండించిన పంటను వారికి దగ్గరలోని కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వంవారు నిర్ణయిచిన నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యంను తీసుకొనివచ్చి తగిన మద్దతు ధర పొందవలసినదిగా జిల్లా కలెక్టరు, విశాఖపట్నం వారు తెలిపియున్నారు.

# అత్యాచారానికి మరణ శిక్ష

- 7 రోజుల్లో దర్యాప్తు, 14 రోజుల్లో కోర్టు వాదనలు, వెరశి 21 రోజుల్లో తీర్పు
- కొత్త చట్టానికి గ్రీన్ సిగ్నల్, 'ఏపీ దిశ'గా నామకరణం



అమరావతి: ఏపీ కేబినెట్ సమావేశం కొద్దిసేపటి క్రితం ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఏపీలో కొత్త చట్టాన్ని తెచ్చేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నలిచ్చింది.

అత్యాచారం చేస్తే మరణ శిక్ష విధించాలని కేబినెట్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. నిర్ధారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇవ్వాలని ప్రభుత్వం చెబుతోంది. అత్యాచార కేసుల్లో ఏడు రోజుల్లో పోలీస్ దర్యాప్తు పూర్తి చేయాలని, 14 రోజుల్లో కోర్టులో వాదనలు, 21 రోజుల్లో తీర్పు వెల్లడించాలని కేబినెట్ చెబుతోంది. ప్రస్తుతం ఉన్న 4 నెలల విచారణ సమయాన్ని 21 రోజులకు కుదిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

కొత్త చట్టానికి ఏపీ దిశ చట్టంగా నామకరణం చేశారు. దీంతో పాటుగా ఏపీ క్రిమినల్ లా చట్టం (సవరణ) 2019కి కేబినెట్ ఆమోదం తెలిపింది. అత్యాచార కేసులకు సంబంధించి ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని కేబినెట్ అభిప్రాయపడింది. ప్రత్యేక కోర్టు పరిధిలో యాసిడ్ దాడులు, అత్యాచారం కేసులు తేవాలని నిర్ణయించారు.

సోషల్ మీడియాలో మహిళలను కించపరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చిన్నారులను లైంగికంగా వేధిస్తే ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించాలని కేబినెట్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అలాగే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ... చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా గ్రామ సచివాలయం, వాలంటీర్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ పర్యవేక్షణ కోసం కొత్త శాఖ ఏర్పాటు చేయాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.

# 'ఏపీ దిశ' చట్టం చేయడం అభినందనీయం

- ఆ చట్టాలు పూర్తి స్థాయిలో అమలు జరగాలి
- ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి



విశాఖ సిటీ : దేశంలో జరుగుతున్న పలు అసాంఘిక కార్యక్రమాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళలకు అండగా మరో చారిత్రాత్మక బిల్లుకు ఏపీ మంత్రివర్గం ఆమోద ముద్ర వేయడాన్ని సమర్థిస్తూ ఏపీలో దిశ ఏక్ట్‌గా చేయడం అభినందించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి ప్రభుత్వాన్ని ప్రశంసించారు. మన దేశంలో చట్టాలు చేయడం ఆదినుంచి వస్తోందని, అయితే ఆ చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయగలిగితే గొప్ప చట్టమౌతుందని ఆమె అభిప్రాయపడ్డారు. 2013లో నిర్భయ చట్టం చేసినా శిక్ష అమలు చేయడంలో కాలాతీతం గమనించదగ్గదే. గత 10 సంవత్సరాలుగా ఎన్నో కేసులు ఇదే కోవకు చెందినవిగా గుర్తింపబడ్డాయి. సత్వరమే ఏపీ దిశ ఏక్ట్‌తో ఆ కేసులన్నీ విచారణ జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున ఏపీ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు రమణి కుమారి తెలియజేశారు. సభలో ఏపీ దిశ చట్టాన్ని ఆమోదించిన సభ్యులందరికీ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తన అభినందనలు తెలుపుతున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి తెలియజేశారు.

# ప్రతిభను చాటుకున్న ఫిట్జీ వైజాగ్ సెంటర్ విద్యార్థులు



విశాఖసిటీ : ఫిట్జీ వైజాగ్ సెంటర్ విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారు. కిశోర్ వైజ్ఞానికి ప్రోత్సాహన్ యోజన (కె.వి.పి.వై) 2019 నిర్వహించిన ప్రతిభా పురస్కార పరీక్షలలో ప్రథమ స్థాయి పరీక్షలో ఉత్తీర్ణులై రెండవ స్థాయికి అర్హత సాధించారు. కె.వి.పి.వై ప్రతిభా పురస్కార పరీక్షలు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్‌సి) బెంగుళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం, విద్యార్థులలో దాగి ఉన్న పరిశోధనా ప్రతిభలను గుర్తించి, ప్రోత్సహించటం, తద్వారా వారిలో ఉన్న శాస్త్ర పరిజ్ఞానాన్ని వెలికితీసి జాతికి ఉపయోగపడేలా తీర్చి దిద్దటము. కె.వి.పి.వై అర్హత పొందిన విద్యార్థులు ప్రీ పి.హెచ్.డి వరకు స్కాలర్ షిప్ ను పొందగలరు. ఎస్‌ఎ (ఇంటర్ ఫస్టియర్)లో ఉత్తీర్ణత పొందిన వారు అమన్ మల్లిక్, ఇంద్రనీల మనోజ్, మహిమ్ సర్కార్, ఎస్ఎక్స్ (ఇంటర్ సెకెండియర్)లో ఉత్తీర్ణత పొందిన వారు వెంపడాపు భార్గవ్, జి. నాగ వెంకట శివ సాయి కుమార్ రెడ్డి, కె. భరత్ కల్యాణ్ రామ్, యశ్వంత్ అల్లు, విశాల్ ఛత్రగడ్డ ఈ 8 మంది ఫిట్జీ వైజాగ్ సెంటర్ విద్యార్థులు ప్రథమస్థాయి పరీక్షలో ఉత్తీర్ణత పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఫిట్జీ వైజాగ్ సెంటర్ హెడ్ పెండెల మస్తాన్ రావ్ మాట్లాడుతూ ఈ సెంటర్ విద్యార్థులు కేవలం ఐఐటీ - జెఇఇ ప్రవేశ పరీక్షల్లోనే కాకుండా అన్ని జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ తమ సత్తా చూపించగలరనడానికి ఇదో నిదర్శనమని అన్నారు. ఈ విజయం వెనుక విద్యార్థుల అకుంఠిత దీక్ష మరియు నిపుణులైన అధ్యాపకుల సహకారం ఉందని తెలియజేస్తూ విజేతలను అభినందించారు.

# ప్రైవేటు భద్రతా ఏజెన్సీ చట్టానికి మార్పులు





అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రైవేటు భద్రతా ఏజెన్సీల నియంత్రణా చట్టం-2005కు కొత్తమార్గదర్శకాలు విడుదల చేస్తూ బుధవారం నోటిఫికేషన్ జారీ అయింది. కేంద్ర హోంశాఖ సూచనల మేరకు ప్రభుత్వం ప్రైవేటు భద్రతా ఏజెన్సీలు, నగదు రవాణా నిబంధనలపై మార్పులు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం సిఫార్సులతో ప్రైవేటు భద్రతా ఏజెన్సీలు, నగదు రవాణా నిబంధనలపై కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసి పలు సూచనలు చేసింది. నగదు తరలింపు చేసే ప్రైవేటు భద్రతా ఏజెన్సీలు ప్రభుత్వం వద్ద తమ వివరాలను నమోదు చేసుకోవాలని స్పష్టం చేసింది. ప్రైవేటు, ప్రభుత్వ బ్యాంకులు భద్రతా ఏజెన్సీల నియామకానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొంది. ప్రైవేటు భద్రతా ఏజెన్సీలు రూ. 10 లక్షలకు మించి నగదు తరలిస్తే.. ఇద్దరు సాయుధ గార్డులు, నిర్దేశిత ప్రమాణాలతో కూడిన నగదు తరలింపు వాహనం ఉండాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేకాక నగదు తరలింపు వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశించింది. పట్టణ ప్రాంతాల్లో రాత్రి 9 గంటల తర్వాత, గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల తర్వాత నగదు తరలించేందుకు వీల్లేదని ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇక మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటలలోపు మాత్రమే నగదు తరలింపు చేపట్టాలని సూచించింది.

# విజయవంతంగా నింగిలోకి పీఎస్‌ఎల్‌వీ సీ-48

**ప్రధాని మోదీ, సీఎం జగన్ అభినందనలు .. సంబురాల్లో శాస్త్రవేత్తలు**



సూళ్లూరుపేట: నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఓ అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. షార్ మొదటి ప్రయోగ వేదిక నుంచి బుధవారం సాయంత్రం 3.25 గంటలకు పీఎస్‌ఎల్‌వీ సీ-48 ఉపగ్రహ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. మరో వైపు రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు సంబురాలు జరుపుకుంటున్నారు.

పీఎస్‌ఎల్‌వీ సీ48 ద్వారా 648 కిలోల బరువు కలిగిన రీశాట్2బీఆర్1 ఉపగ్రహంతోపాటు అమెరికాకు చెందిన 4 లీమూర్ అనే ఉపగ్రహాలు, టైవోక్0129, ఆరు ఐహోప్‌శాట్ ఉపగ్రహాలు, జపాన్‌కు చెందిన క్యూపీఎస్‌సార్, ఇటలీకి చెందిన తైవాక్0092, ఇజ్రాయెల్‌కు చెందిన డచీఫ్యాట్3 అనే ఉపగ్రహాలను 576 కి.మీ. ఎత్తులోని సన్ సింక్రనస్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టారు.

రిశాట్-2బీఆర్1 ఉపగ్రహం.. వ్యవసాయం, అటవీ, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో ఉపయోగపడనుంది. గత మే 22న ప్రయోగించిన రిశాట్-2బీకి కొనసాగింపుగా దీన్ని ప్రయోగించారు. ఇక ఇస్రో ప్రయోగాల్లో పీఎస్‌ఎల్వీ రాకెట్‌కు ప్రత్యేక స్థానమున్నది. ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన రాకెట్లలో ఒకటిగా దీనికి పేరుంది. 49 ప్రయోగాల్లో కేవలం రెండు మాత్రమే విఫలమయ్యాయి. మూడో తరం లాంచ్ వెహికల్ అయిన పీఎస్‌ఎల్వీ.. చంద్రయాన్-1, మంగళ్‌యాన్ మిషన్లను విజయవంతం చేసింది. కాగా ఇప్పటివరకూ 74 రకాల రాకెట్లను నింగిలోకి పంపిన ఇస్రో... ఈ ప్రయోగంతో ప్లాటినం జూబ్లీని అందుకుంది. అంతేకాకుండా పీఎస్‌ఎల్‌వీ సిరీస్‌లో 50వ ప్రయోగానికి విజయవంతంగా పూర్తి చేసింది.

**భవిష్యత్‌లో ఇస్రో మరిన్ని ప్రయోగాలు**

ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.శివన్ మాట్లాడుతూ... ఈ రోజు చారిత్రాత్మకమైన 50వ పీఎస్‌ఎల్వీ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించాం. శ్రీహరికోట నుంచి ఇది 75వ ప్రయోగం. 26 సంవత్సరాల పీఎస్‌ఎల్‌వీ రాకెట్ విజయాలలో ఎందరో శాస్త్రవేత్తల కృషి ఉంది. పీఎస్‌ఎల్వీని వివిధ రకాలుగా అభివృద్ధి చేశాం. భవిష్యత్‌లో ఎన్నో ప్రయోగాలకు ఇస్రో సిద్ధంగా ఉంది అని తెలిపారు.

**శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ, సీఎం జగన్ అభినందనలు**

పీఎస్‌ఎల్‌వీ సీ48 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. భవిష్యత్‌లో ఇస్రో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ఏలూరులో సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

## సందడి చేసిన రాశీఖన్నా, ఈషారెబ్బా





ఏలూరు : బుదవారం ఉదయం 9.45గం.లకు ఏలూరులో కొత్త బస్ స్టాండ్ వద్ద సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) చేతులుమీదిగా ప్రారంభించి జోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉషా గ్రూప్ చైర్మన్ - ఉషా బాలకృష్ణ రావు చేతులు మీదిగా మెన్స్వేర్ విభాగాన్ని ప్రారంభించారు.

అదేవిధంగా పట్టు చీరల విభాగాన్ని - సినీతార రాశీఖన్నా ప్రారంభించారు, బంగారు నగల విభాగాన్ని సినీతార ఈషారెబ్బా ప్రారంభించటం జరిగింది. గుప్తా గ్రూప్ చైర్మన్ - మధుపల్లి మల్లీశ్వరిగారు మొదటి కొనుగోలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా కోటగిరి శ్రీధర్ - ఏలూరు పార్లమెంటు సభ్యులు,అంబికా కృష్ణ - చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అంబికా అగరబత్తీస్ అరోమా ఇండస్ట్రీస్ విచ్చేయటం జరిగింది.

అదేవిధంగా జబర్దస్ట్ టీం హైపర్ ఆది, రైజింగ్ రాజు టీం ఈ కార్యక్రమానికి విచ్చేసి హాస్య వినోదాన్ని పంచటం జరిగింది.

ఈ సందర్భంగా సి.ఎం.ఆర్. సంస్థల అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ఏలూరు మరియు పరిసర ప్రాంత ప్రజలను దృష్టిలో ఉంచుకుని పండుగలకు మరియు వివాహాది శుభకార్యాలకు కావలసినటువంటి అన్నిరకాల వస్త్రాభరణాలు హోల్ సేల్ రేట్లకు అందించాలనే ఉద్దేశంతో మేము ఇక్కడ అతి పెద్ద షాపింగ్ మాల్ సుమారు 40 వేల చదరపు గజాల స్థలంలో నిర్మించి అందరికీ అందుబాటు ధరలలో అందించనున్నట్లు తెలియజేసారు.

మా ఈ షోరూంలో అన్ని కేటగిరీలకు సంబంధించినటువంటి బంగారు ఆభరణాలు మరియు కంచి పట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు, సూరత్ కేటలాగ్ శారీస్, ఫ్యాన్సీ శారీస్, చుడీదార్ డ్రెస్ మెటీరియల్స్, చుడీదార్ రెడీమేడ్స్, అన్నిరకాల మెన్స్వేర్, కిడ్వేర్, వెస్ట్రన్‌వేర్, కాస్మెటిక్స్ మరియు ఫుట్‌వేర్ అన్నిరకాల బ్రాండులు మాదగ్గర లభించునని తెలియజేసారు.

ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కస్టమర్ దేవుళ్ళకు, ముఖ్య అతిథులకు, శ్రేయోభిలా షులకు, పత్రికా సిబ్బందికి మరియు పోలీసు సిబ్బందికి అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసారు.





VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com